ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక


APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 281 | ఆదివారం 7-06-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





## అన్నామలైకు భారీ ఫాలోయింగ్

- 'వియ్ ద లీడర్స్' ఉద్యమానికి ఊహించని మద్దతు
- ఒక్కరోజులోనే 14 లక్షలమంది ఫాలోవర్లు చేరిక
- నైతిక రాజకీయాల కోసం 'ఏపీజే అబ్దుల్ కలాం కేంద్రం'
- వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడదాం: యువతకు పిలుపు

చెన్నై

తమిళనాడు రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై పార్టీకి రాజీనామా చేసిన 24గంటల్లోనే 14లక్షలకు పైగా ప్రజలు ఆయనతో చేరారు. తాను చేపట్టే 'వుయ్ ద లీడర్స్' ఉద్యమంలో చేరాలని కోరుతూ అన్నామలై ఆన్‌లైన్ లింక్ ను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో పెద్దఎత్తున స్పందన వస్తోంది. శుక్రవారం నుంచి శనివారం సాయంత్రానికి 14లక్షలకు పైగా ప్రజలు అందులో చేరారు. ఇంకా సభ్యత్వాలు కొనసాగుతున్నాయి. ఇదే పేరుతో ఆయన 2020లోనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. శుక్రవారం అన్నామలై మాట్లాడుతూ.. నైతిక రాజకీయాల కోసం ఏపీజే అబ్దుల్ కలాం కేంద్రాన్ని

-మిగతా 2 లో



# సహారా ఎడారిలో విషాదం..

### దాహంతో 49 మంది మృతి

- మధ్యలో ఆగిపోయిన ట్రక్కు..
- రోజుల తరబడి ఎడారిలో చిక్కుకున్న ప్రయాణికులు
- ఇద్దరి సాహసంతో వెలుగులోకి ఘటన
- ఎండ తీవ్రత, నీటి కొరతతో ప్రాణాలు కోల్పోయిన వలసదారులు
- ట్రక్కు చుట్టూ మృతదేహాలు..
- సహారా ఎడారిలో హృదయవిదారక దృశ్యాలు

**సహారా సామాజిక తెలంగాణ న్యూస్ /జూన్ 06**

పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడారిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేకుందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా..

-మిగతా 2 లో

## అష్టదరిద్రులు అడ్డంపడ్డా
# అభివృద్ధి ఆగదు

### ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తాం

- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి జిల్లాలో రూ.2,284 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్, ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ మార్కెట్ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిపెడుతుందని, రైతులకు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశ చూపుతుందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి పనులను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేస్తూ, తెలంగాణను ప్రపంచస్థాయి నగరాలు, పారిశ్రామిక కేంద్రాల సరసన నిలిపే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు.

2






## మేం పన్నులు కట్టి ఢిల్లీకి సలాం కొట్టాలా?

- మేం అనుమతుల కోసం వెళ్తే...గుజరాత్ రమ్మంటున్నారు
- చిత్తశుద్ధి ఉంటే యూపీలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయండి
- పెట్టుబడుల్ని బలవంతంగా గుంజుకుంటున్నారు
- ఉత్తరాది, దక్షిణాది అంతరాలు పెంచొద్దు
- త్వరలో చైనాకు వెళ్లి నేర్చుకుంటా..
- జులై నాటికి 20ఏండ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి :
- దిహిందూ హడ్లీ-2026లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

"మేం పన్నులు కట్టి ఢిల్లీకి సలాం కొట్టాలా? పనిచేసే రాష్ట్రాలను శిక్ష?ంచొద్దు. దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి ఎక్కువ ఆదాయం ఇస్తూ, తక్కువ తీసుకుంటున్నాయి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రి అంతా ఉత్తరాది రాష్ట్రాలవారే. ప్రజల్లో ప్రాంతాల మధ్య ఇలాంటి అంతరాలు పెంచొద్దు. బీజేపీ ప్రతిపాదించినట్టు పార్లమెంటులో సీట్ల సంఖ్యను పెంచితే ఈ అంతరాలు మరింత పెరుగుతాయి.

-మిగతా 2 లో



## కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

- ప్రధాని చేతగానితనం వల్ల విద్యార్థులు రోడ్డున పడ్డారు
- వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది
- లిబర్టీ సర్కిల్ ధర్నాలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ సామాజిక తెలంగాణ న్యూస్ /జూన్ 06**

నీట్ పరీక్ష వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రధాని చేతగానితనం వల్ల లక్షలాది మంది విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆవేదన చెందారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థతను వ్యతిరేకిస్తూ శనివారం లిబర్టీ సర్కిల్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఐదు రాష్ట్రాలు ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు.

పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యమే..

ప్రధాని చేతగానితనం వల్ల విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. దేశవ్యాప్తంగా

-మిగతా 2 లో



# కాక్రోచ్‌లా.. విశ్వరూపం!

- ఢిల్లీలో జెన్ జెడ్ నిరసన
- కాక్రోచ్ తొలి కార్యక్రమం సక్సెస్
- విద్యావ్యవస్థ వైఫల్యాలపై ఆందోళనకు పిలుపు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్‌తో ధర్నా
- ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుత ఆందోళన
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ సహా భారీగా యువత హాజరు
- కాక్రోచ్ మాస్క్ ధరించి నిరసనలో పాల్గొన్న జెన్ జెడ్ తరం


2

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, దేశ విద్యావ్యవస్థలో జరుగుతున్న లోపాలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వేదికగా భారీ ఉద్యమం మొదలైంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే పిలుపునిచ్చిన జంతర్ మంతర్ శాంతియుత నిరసన ప్రదర్శనకు ఢిల్లీ పోలీసులు అధికారికంగా అనుమతి ఇచ్చారు. దీంతో శనివారం ఉదయం నుంచే జంతర్ మంతర్ వద్దకు యువత భారీగా తరలివచ్చారు. అక్కడ శాంతియుతంగా నిరసన ప్రదర్శన కొనసాగింది. ఈ నిరసనలో సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుంది. నిరసనలో కాక్రోచ్ మాస్కులతో యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హుల హక్కులను కాపాడాలి

-నిరుపేదలకు ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలి

-జహంగీర్ పాషా



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా/ షామీర్‌పేట్ /సామాజిక తెలంగాణ న్యూస్ జూన్, 06**


శనివారం కలెక్టరేట్ ఆవరణలో పేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న నిరుపేదల గృహ పథకంలో అర్హత లేని వ్యక్తులు లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని ఇంటర్నేషనల్ ఫోరం ఆఫ్ యాంటీ కరప్షన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జహంగీర్ పాషా డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న ఒక వ్యక్తి కుటుంబానికి ఇప్పటికే ఆస్తులు, నివాస గృహాలు ఉన్నప్పటికీ నిరుపేదల పథకం ప్రయోజనం పొందినట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. పేదలు, నిరాశ్రయులు, నిజమైన అర్హుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి గృహాలను నిర్మిస్తుంటే, అర్హత లేని వారు లబ్ధి పొందడం వల్ల నిజమైన లబ్ధిదారులకు

-మిగతా 2 లో

## బోధిధర్మ ఆయుర్వేదం పేరుతో
# ప్రాణాల వ్యాపారమా.?

- క్యాన్సర్ తగ్గిస్తామని చెప్పి కిడ్నీలు దెబ్బతీశారా.?
- ఆయుర్వేదం ముసుగులో లక్షల దోపిడీ ఆరోపణలు
- చర్యలు తీసుకోవాలంటూ బాధితుల డిమాండ్




**హనుమకొండ/హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్ /జూన్ 06**

ఆయుర్వేదం మందులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న బోధిధర్మ ఆయుర్వేదిక్ ట్రస్ట్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. బోడుప్పల్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ, ఆయుర్వేదం మరియు సిద్ధ వైద్యం పేరుతో ప్రజల నుంచి భారీ మొత్తంలో వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతోందని బాధితులు ఆరోపిస్తున్నారు.

బాధితుల కథనం ప్రకారం, ట్రస్ట్ నిర్వాహకుడు పండిట్ శ్రీనివాస్‌కు ఆయుర్వేద వైద్యంలో కనీస అర్హతలు లేవని, అయినప్పటికీ తాను ఎన్నో క్లిష్ట వ్యాధులను నయం చేయగలనంటూ యూట్యూబ్, సోషల్ మీడియాలలో తప్పుడు ప్రచారం చేసుకుంటూ ప్రజలను ఆకర్షిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా క్యాన్సర్, కిడ్నీ, కాలేయం వంటి ప్రాణాంతక వ్యాధులకు పూర్తిస్థాయి చికిత్స అందిస్తామని తప్పుడు హామీలు ఇస్తూ రోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. తాజాగా హనుమకొండకు చెందిన ఓ మహిళకు క్యాన్సర్ నయం చేస్తామని చెప్పి సిద్ధ వైద్యం మందులు ఇచ్చారని, వాటి వాడకం తర్వాత ఆమె ఆరోగ్యం పూర్తిగా క్షీణించి కిడ్నీలు తీవ్రంగా దెబ్బతిన్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది.

-మిగతా 2 లో



## కోడింగ్‌లో.. భారత్ భేష్

- ఐటీ రంగంలో భారత్ తిరుగులేని శక్తి
- భారత విద్యా, ప్రతిభ ప్రమాణాలు అద్భుతం
- భారత్, రష్యది సోదర సంబంధమన్న పుతిన్
- పాశ్చాత్య దేశాల ఒత్తిళ్లకు భారత్ లొంగదని పునరుద్ఘాటన
- ప్రధాని మోదీ నాయకత్వానికి పుతిన్ కితాబు

న్యూఢిల్లీ,

భారతదేశ ప్రతిభ, విద్యా ప్రమాణాలపై రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. ఇరుదేశాల మధ్య ఉన్న సంబంధాలు కేవలం దౌత్యపరమైనవి కావని, అవి పూర్తి నమ్మకం, సోదర భావంతో కూడుకున్నవని స్పష్టం చేశారు. రష్యాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక వేదిక' (ఎస్పీఈఎఫ్ 2026) ప్లీనరీలో మాట్లాడుతూ.. భారతదేశానికి ఉన్న మానవ వనరుల శక్తిని పుతిన్ ప్రత్యేకంగా కొనియాడారు. సాంకేతిక రంగంలో భారతీయ ఐటీ నిపుణులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు ప్రపంచవ్యాప్తంగా అద్వితీయమైన గుర్తింపు తెచ్చుకున్నారని ప్రశంసించారు. "భారతదేశ ప్రజలు ఎంత ప్రతిభావంతులో, ఎంతటి విద్యావంతులో మాకు బాగా తెలుసు. ముఖ్యంగా కోడింగ్ రంగంలో భారతీయులు ప్రపంచ ప్రఖ్యాతి గాంచారు. అంతర్జాతీయ ఐటీ పరిశ్రమలో ఇండియానే లీడర్" అని పుతిన్ పేర్కొన్నారు. ఇదే వేదికపై భారత వ్యూహాత్మక స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పుతిన్ ఆబాలించారు. రష్యాతో సంబంధాలను తగ్గించుకోవాలంటూ అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ఒత్తిడి తెచ్చాయని, భారత్ వాటిని తిప్పికొట్టిందని వ్యాఖ్యానించారు. భారత్ లేదా చైనా లాంటి సార్వభౌమాధికారం ఉన్న దేశాలు విదేశాల నుంచి వచ్చే ఎలాంటి ఆదేశాలను ఖాతరు చేయవని, స్వతంత్ర నిర్ణయాధికారమే

-మిగతా 2 లో

## ప్లాస్టిక్ కరెన్సీని పరిశీలిస్తున్నాం.. ఆర్బీఐ గవర్నర్

2 లో



# సహారా ఎడారిలో విషాదం..

మొదటి తరువాయి

వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజుల పాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద ఉన్న నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు.

చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడినుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు. విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అయితే, ట్రక్కు ఆగిపోవడానికి కారణమేంటీ, వీరు ఎడారిలో ఎన్ని రోజులు చిక్కుకుపోయారన్న దానిపై స్పష్టత లేదు. సాధారణంగా ఈ ఎడారి జోన్ మీదుగా పౌరులు రాకపోకలు సాగించడం చాలా అరుదని స్థానిక అధికారులు వెల్లడించారు. ఎక్కువ ఆఫ్రికా దేశాల నుంచి యూరప్‌కు వలసవెళ్లేవారు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తారని తెలిపారు.

గతంలోనూ అనేక మంది ఇసుక వేడి,

దాహం, ఆకలితో ఈ మార్గంలో ప్రాణాలు విడిచినట్లు గుర్తుచేసుకున్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

మొదటి తరువాయి

లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది. నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో పరీక్షను రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. నీట్ పరీక్ష వైఫల్యానికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ అండగా ఉంటుంది..

విద్యార్థులు నెలల తరబడి కష్టపడి సిద్ధమైతే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి శ్రమ వృథా అయింది. చైనా వాళ్లు దేశంలోకి చొచ్చుకొని రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వ చేతగాని తనమే. కేంద్ర ప్రభుత్వ ఉదాసీనత వల్లే నీట్ పరీక్షల వైఫల్యం జరిగింది. నష్టపోయిన విద్యార్థుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టింది అని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# అన్నామలైకు భారీ ఫాలోయింగ్

మొదటి తరువాయి

కోయంబత్తూర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలో కొత్త పార్టీ పెట్టనున్నట్లు ప్రకటించారు. ఐపీఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి మంచి ఉద్దేశంతో నాడు భాజపాలో చేరానని, అదే ఉద్దేశంతో నేడు కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఒక సామాన్యుడు రాజకీయాల్లోకి రావడం చాలా పెద్ద విషయమని అన్నారు. నేతల దగ్గరకు ప్రజలకు తీసుకువెళ్లడం కాకుండా.. రాజకీయాలనే ప్రజల వద్దకు తీసుకువెళ్లడమే తన ఆలోచన అని పేర్కొన్నారు. సంప్రదాయ, వంశపారంపర్య రాజకీయాలను అంతం చేయడానికి తనతో కలసిరావాలని యువతను కోరారు. వియ్ ది పీపుల్‌ను ప్రారంభించిన ఒక్క రోజులోనే కొత్తగా 14 లక్షల మంది వాలంటీర్లుగా తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగడమే తన లక్ష్యమని అన్నామలై ఇప్పటికే స్పష్టం చేశారు. సామాన్యుల ప్రయోజనాలే కేంద్రంగా రాజకీయాలు ఉండాలని చెప్పారు. అసలైన మార్పునకు దారితీసే రాజకీయాల అవసరం ఉందని అన్నారు. భవిష్యత్తు తరాలకు గట్టి పునాదులు వేసేందుకు తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. వ్యక్తి పూజకు, కుటుంబరాజకీయాలకు తావులేదని చెప్పారు. తన ఉద్యమానికి వాలంటీర్లే జీవనాడి అని అన్నారు. కొత్త తరం నాయకులను వెలుగులోకి తీసుకొచ్చేందుకు, క్షేత్రస్థాయిలో అసలైన మార్పు కోసం వాలంటీర్లు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. విద్య, ఆరోగ్యం, పర్యావరణం.. ఇలా తమకు నచ్చిన రంగాన్ని వాలంటీర్లు ఎంచుకుని చేతనైన మేరకు తాముంటున్న చోట మేలి మార్పులు తీసుకురావాలని కోరారు. రాబోయే రోజులు మరింత మెరుగ్గా ఉండేలా తాను చేస్తున్న ప్రయత్నాలను చేయూతను ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# బోధిధర్మ ఆయుర్వేదం పేరుతో ప్రాణాల వ్యాపారమా.?

మొదటి తరువాయి

ఇదే వ్యక్తిపై గతంలో కూడా అనేక ఆరోపణలు వచ్చాయని, కొన్ని మీడియాలలో కథనాలు ప్రచురించినప్పటికీ ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరపలేదని, ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు మామూళ్ల కోసం ఇతనితో చేతులు కలిపారని బాధితులు విమర్శిస్తున్నారు. కొంతమంది అధికారులను ఆర్థిక బలంతో ప్రభావితం చేస్తూ వ్యవహారాన్ని మేనేజ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం, ఆయుష్ శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అర్హతలు లేకుండా వైద్య సేవలు అందిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నకిలీ వైద్య కేంద్రాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని కోరుతున్నారు. ఆరోగ్యం పేరుతో ఆశ చూపించి ప్రాణాలతో వ్యాపారం చేసే వారిని ఉపేక్షిస్తే మరిన్ని అమాయక కుటుంబాలు బలవుతాయని ప్రజలు హెచ్చరిస్తున్నారు. బోధిధర్మ ఆయుర్వేదిక్ ట్రస్ట్ ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికితీసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్ని వర్గాల నుంచి డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

# మేం పన్నులు కట్టి ఢిల్లీకి సలాం కొట్టాలా?

కేరళలో లోక్‌సభ సీట్లు 20 నుంచి 30కి పెరిగితే ఉత్తరప్రదేశ్‌లో 80 నుంచి120 పెరుగుతాయి.. ఇది సరైంది కాదు. దీన్నే మేం వ్యతిరేకిస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ల పేరుతో రాజకీయ జిమ్మిక్కులు చేస్తున్నారు. పార్లమెంట్ సీట్ల పెంపును మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపెట్టడాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం. నిజంగానే కేంద్రానికి మహిళా రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధి ఉంటే 2027లో ఉత్తరప్రదేశ్ ఎన్నికలు వస్తున్నాయి. అక్కడ ఆ బిల్లును అమలు చేయాలి" అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఫైర్ అయ్యారు. బీజేపీ విధానాలు, ప్రధాని మోడీ వైఖరి సరైనవి కావని స్పష్టం చేశారు. శనివారం బెంగుళూరులో ది హిందూ ఆంగ్ల దినపత్రిక నిర్వహించిన 'హడ్లీ-2026' లో ఆ గ్రూప్ డైరెక్టర్ ఎన్ రామ్ అడిగిన అనేక ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు చెప్పారు. రాష్ట్ర విభజన, స్థానిక కారణాలతోనే తాను తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యత్వానికి, ఆపార్టీకి రాజీనామా చేసి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీలో చేరానని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానం విషయాలన్నీ రాహుల్ గాంధీకి తెలియజేశానని వివరించారు. గతంలో రాష్ట్రాన్ని పాలించే అవకాశం వచ్చిన వారు పాలకులుగా భావించారనీ, తాను సేవ చేయడానికి వచ్చిన ప్రజా ప్రతినిధిగా భావిస్తానని చెప్పారు. తెలంగాణలో ప్రభుత్వరంగంలో 2 లక్షలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనీ, మాజీ సీఎం కేసీఆర్ ఆ సమస్యను పరిష్కరించలేదని విమర్శించారు. ఓ ఆర్‌ఎంపీ డాక్టర్ ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా నియమించారనీ, ఆయన గ్రూప్-1 అభ్యర్థులన ఇంటర్వ్యూ చేస్తాడంటే ఇంతకంటే దౌర్భాగ్యం ఏముందన్నారు. అందుకే తాను యూపీఎస్సీ పనిని అధ్యయనం చేసి, దాన్ని టీజీపీఎస్సీలో అమలు చేస్తున్నామన్నారు. గతంలో మహారాష్ట్ర తర్వాత తెలంగాణలోనే ఎక్కువ సంఖ్యలో రైతు ఆత్మహత్యలు జరిగేవనీ, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 25,035 రైతు కుటుంబాలకు చెందిన రూ.20,616 కోట్ల రుణాలను మాఫీ చేశామనీ, ఫలితంగా 2024-25 సంవత్సరంలో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను ఎన్‌సీఆర్‌బీ గుర్తించిందని చెప్పారు. కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి, పంట ఉత్పత్తుల సేకరణను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

- ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం
- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సీఎం రేవంత్ రెడ్డి




రంగారెడ్డి,

రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళు ‌న్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆర్ఆర్ఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డం పడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని తెలిపారు. 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో ఉంది. ఎన్ని మరమ్మతులు చేసినా.. చెడిపోయిన ఆ కారు ఇక పనికిరాదు. కేసీఆర్ కుర్చీ వేసుకొని కూర్చొని.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పారు. కానీ.. గెలిచిన తర్వాత పట్టించుకోలేదు. మేం అభివృద్ధి చేస్తుంటే.. అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని బీఆర్ఎస్ చెబుతోంది. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ వద్దని.. ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 500 కంపెనీలు తీసుకురావాలని యత్నిస్తున్నాం. బీఆర్ఎస్ నేతలు దశాబ్దంలోనే శతాబ్దానికి సరిపడా విధ్వంసం చేశారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనలేని మోదీ గద్దె దిగాలి. రాహుల్ గాంధీని ప్రధాని చేసి.. మొత్తం ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తా. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా తెస్తా. మెట్రో విస్తరణకు, ఆర్ఆర్ఆర్‌కు వెంటనే నిధులు తీసుకొస్తా అని సీఎం అన్నారు.

# కాక్రోచ్‌లా.. విశ్వరూపం!

- ఢిల్లీలో జెన్ జెడ్ నిరసన
- కాక్రోచ్ తొలి కార్యక్రమం సక్సెస్
- విద్యావ్యవస్థ వైఫల్యాలపై ఆందోళనకు పిలుపు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్‌తో ధర్నా
- ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుత ఆందోళన
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ సహా భారీగా యువత హాజరు
- కాక్రోచ్ మాస్క్ ధరించి నిరసనలో పాల్గొన్న జెన్ జెడ్ తరం

న్యూఢిల్లీ,

నిరసనలో పాల్గొన్న అభిజీత్..

కాగా, నిరసనకు వచ్చే వారు ఒక పుస్తకం, జాతీయ జెండా తీసుకురావాలని సీజేపీ నేత అభిజీత్ సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జంతర్ మంతర్ వద్ద అందరినీ కలుసుకోవాలని ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఉద్యమం ప్రేమ, శాంతి, రాజ్యాంగబద్ధ విలువల ఆధారంగా కొనసాగాలని తెలిపారు. నిరసనలో పాల్గొనేవారు పోలీసు సిబ్బందికి పూలు అందించికృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యమం హింసాత్మకంగా కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో



కొనసాగాలని, ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఈ నిరసన కార్యక్రమం కొనసాగడం విశేషం.

**అరెస్టు చేసే దీక్ష చేస్తాం : సోనమ్ వాంగ్‌చుక్**

ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. దిప్పేను అరెస్టు చేస్తే తాను ఆరు వారాలపాటు నిరాహార దీక్ష చేపడతానని తెలిపారు. నిరసనలో పాల్గొనే యువత శాంతియుతంగా వ్యవహరించాలని, అతి కారులతో సహకరించాలని సూచించారు. నీటి సీసాలు, మొబైల్ ఫోన్లు వంటి అనవసరమైన వస్తువులనే వెంట తీసుకురావాలని చెప్పారు. పూలు తీసుకురావాలని కూడా ప్రోత్సహించారు. అలాగే ఎవరైనా ఆయుధాలు లేదా అనుమానాస్పద వస్తువులు తీసుకువస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**భారీగా పోలీసుల మోహరింపు**

నిరసన నేపథ్యంలో జాతీయ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్ మంతర్ పరిసరాలతో పాటు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా నగరము ప్రవేశ మార్గాలు, కీలక ప్రాంతాల్లో అదనపు భద్రత సిబ్బందిని మోహరించారు. శాంతి భద్రతలు విఘాతం కలగకుండా వెయ్యి మందికి పైగా పోలీసులను రంగంలోకి దించారు. అయితే పౌరుల నిరసన నిర్వహణకు సంబంధించి అధికారిక అనుమతి అత్యవసరం అందలేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ సామాజిక మాధ్యమాల పర్యవేక్షణతో పాటు ఇతర సమాచారం ఆధారాలపై ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు 3

# కోడింగ్‌లో.. భారత్ భేష్

మొదటి తరువాయి


ఆయా దేశాల బలమని పేర్కొన్నారు.

మోదీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి..

ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని పుతిన్ కొనియాడారు. ఇది రాత్రికి రాత్రి వచ్చిందని కాదు, మోదీ ప్రభుత్వ కష్టానికి నిదర్శనమని చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఉన్న 60 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని త్వరలోనే 100 బిలియన్ డాలర్లకు పెంచడానికి రష్యా కట్టుబడి ఉందని.. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, హైడ్రోకార్బన్ రంగాలు ఈ వృద్ధికి దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ కరెన్సీని పరిశీలిస్తున్నాం.. ఆర్బీఐ గవర్నర్

న్యూఢిల్లీ:



పాలిమర్ లేదా ప్లాస్టిక్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే ప్రతిపాదనను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) పరిశీలిస్తున్నదని ఆ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శనివారం తెలిపారు. 'మేము దీని లాభనష్టాలు, అమలు చేయడం ప్రయోజనకరంగా ఉంటుందా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తున్నాం' అని ఆయన చెప్పారు. పాలిమర్ నోట్లకు సంబంధించి వచ్చిన వార్తల్లో వాస్తవం ఉన్నదని, అయితే కేంద్ర బ్యాంకు దీనిపై నిర్ణయానికి రాలేదని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నగదు కొరత ఏర్పడిందని వార్తలు వచ్చిన నేపథ్యంలో బ్యాంకింగ్ వ్యవస్థ అంతటా పంపిణీకి తగినంత నగదు అందుబాటులో ఉన్నదని స్పష్టం చేశారు. స్థానికంగా ఎక్కడైనా కొరత ఏర్పడితే త్వరగా స్పందించడానికి కేంద్ర బ్యాంకు సిద్ధంగా ఉన్నదని తెలిపారు.

# అర్హుల హక్కులను కాపాడాలి

మొదటి తరువాయి




అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ, హౌసింగ్ మరియు సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కోరారు. విచారణలో ఆరోపణలు నిజమని తేలితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అర్హత లేని వారికి కేటాయించిన గృహాలను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు

ప్రభుత్వ సంక్షేమ పథకాల అసలు ఉద్దేశ్యం పేదలకు మేలు చేయడమేనని, అందువల్ల పారదర్శకతతో అమలు జరిగేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జహంగీర్ పాషా విజ్ఞప్తి చేశారు.

ఈ ఆరోపణలు ఫిర్యాదుదారులు చేసిన ఆరోపణల ఆధారంగా మాత్రమే ఉన్నాయి. సంబంధిత అధికారుల విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

# నీట్ పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు**



**మంచిర్యాల జూన్ 6, (సామాజిక తెలంగాణ):** రాష్ట్రంలో నీట్-2026 పరీక్ష ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సి.పి.లు,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు, వరి ధాన్యం కొనుగోలు, జూన్ 9న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సభ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21వ తేదీన జరగనున్న నీట్-2026 పరీక్షకు 24 పట్టణాలలో 208 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,72 వేల 956 మంది విద్యార్థులు హాజరు కానున్నారని,ఇందుకు తగిన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర, జిల్లా సమన్వయ కమిటీలు అందుకు అనుగుణంగా పని చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులపై తక్షణమే స్పందించాలని, వదంతులు వ్యాప్తి కాకుండా చూడాలని తెలిపారు.ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం దృష్ట్యా పరీక్ష నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.పరీక్ష రోజున ప్రశ్న పత్రాల తరలింపు, అభ్యర్థుల రిజిస్ట్రేషన్, బయోమెట్రిక్ వెరిఫికేషన్, అభ్యర్థుల తనిఖీ, బందోబస్తు తదితర ఏర్పాట్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టాలని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 71 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 4 వేల 488 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు.ఇప్పటి వరకు 10 లక్షల 58 వేల మంది రైతుల ఖాతాలలో 13 వేల 577 కోట్ల రూపాయల కనీస మద్దతు ధర జమ చేయడం జరిగిందని, మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు చేసి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి మండల మహిళా సమాఖ్యకు 1 చొప్పున 553 బస్సులను మంజూరు చేయడం జరిగిందని,ఈ బస్సులను జూన్ 9వ తేదీన సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహిళా సమాఖ్య సభ్యులకు లాంఛనంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు,సభకు మహిళా సమాఖ్య సభ్యుల తరలింపుపై ఆయా జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు, ఆర్ టి సి రీజినల్ మేనేజర్లు సమన్వయంతో పని చేసి సభను విజయవంతం చేయాలని తెలిపారు. జూన్ 12న రాష్ట్రంలోని పాఠశాలల పునః ప్రారంభానికి విద్యార్థులకు అందజేయవలసిన యూనిఫామ్ లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాశాఖాధికారి లలిత, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శెట్పెల్లి గడ్డపై టిఆర్ఎస్ జెండా సందడి





**-తెలంగాణ తల్లికి నివాళులు, జైజైల మధ్య జెండా ఆవిష్కరణ.**

**-'సామాజిక తెలంగాణ సాధనే మా లక్ష్యం' చంద్రమోహన్ గౌడ్.**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 6,(సామాజిక తెలంగాణ),:** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం, జైపూర్ మండలం శెట్పెల్లి గ్రామం లో శనివారం తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగను గ్రామస్తులు అంగరంగ వైభవంగా, ఉత్సాహంతో జరుపుకున్నారు. మంచిర్యాల జిల్లా ఇంచార్జి ఉదరీ చంద్రమోహన్ గౌడ్ అధ్యక్షతన, వేముల సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాసభకు మహిళలు, యువకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర నాయకులు మంచాల వరలక్ష్మి, అర్చన సేనాపతి, డా. శ్రీశైలం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం జిల్లా ఇంచార్జి చంద్రమోహన్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించగా, 'జై తెలంగాణ, జై కవితక్క' నినాదాలతో శెట్పెల్లి గడ్డ దద్దరిల్లింది.ఈ సందర్భంగా చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ వేదిక కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. కవిత అక్క పాంచజన్య సిద్ధాంతాలతో ప్రజలను రక్షించుకునేందుకు తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేశారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, యువతకు ఉపాధి, రైతును రాజును చేయడం - ఇదే మా సిద్ధాంతం. టిఆర్ఎస్ జెండా కింద నిలబడిన ప్రతి కార్యకర్త ఉద్యమ బిడ్డ మన ఐక్యతే మన బలం అని అన్నారు. శెట్పెల్లి నుండి మొదలైన ఈ జైత్రయాత్ర చెన్నూరు నుండి ఢిల్లీ వరకు వినిపించేలా కృషి చేద్దాం. సామాజిక తెలంగాణ సాధనే మన అంతిమ లక్ష్యం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ అబ్జర్వర్ మంచాల వరలక్ష్మి, మంచిర్యాల అబ్జర్వర్ అర్చన సేనాపతి, చెన్నూరు అబ్జర్వర్ డా.శ్రీశైలం, మంచిర్యాల ఇంచార్జి ఐద ప్రశాంత్, అరుణ్ కుమార్, చెన్నూరు ఇంచార్జి మేడి రాజశేఖర్, వడ్లకొండ రాజేష్, బెల్లంపల్లి సిద్ధంశెట్టి సాజన్, హెచ్ఎంఎస్ స్టేట్ లీడర్ తిప్పని సారన్న,హెచ్ఎంఎస్ కార్యదర్శి అనిల్ రెడ్డి, పెద్దపల్లి ఇంచార్జి పోలసాని హారిక రావు, టిఆర్ఎస్ నాయకులు రాసకొండ లక్ష్మి పావని సురేష్, కొరకొప్పుల మహేష్ గౌడ్, బీరవెల్లి రామకృష్ణ, బీరవెల్లి సంధ్యారాణి తదితరులతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జెండా పండుగను విజయవంతం చేశారు.

# పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్

**- వ్యాధుల నివారణకు పరిశుభ్రతే మార్గం.**

**- వర్షాకాలానికి ముందస్తు సన్నద్ధతపై ప్రత్యేక గ్రామసభ.**

**- వర్షాకాలం నేపథ్యంలో గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం కోరిన సర్పంచ్.**




**దౌల్తాబాద్ జూన్ 6 (సామజిక తెలంగాణ )** మండల కేంద్రం దౌల్తాబాద్ గ్రామంలో శనివారం ప్రత్యేక గ్రామసభ ఎంపీడీవో అఫ్జలొద్దిన్, సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ రమేష్ మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇళ్ల పరిసరాలు, వీధులు, కాలువలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అంటువ్యాధులను నివారించవచ్చని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణలో గ్రామస్తుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం గ్రామ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామ ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, ప్రతిభ, గిరిజ, సరోజ, రాధిక, ఆశా వర్కర్ బాలమణి, వార్డు సభ్యులు ఆల్వాల వంశీ, తూర్పు శ్రీకాంత్, ముక్కెర రేణుక నర్సింలు, పాపగోని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు, తలారి నవనీత ఏసు, జీర్కపల్లి ఇంద్ర నర్సింలు, జాలిగామ సులోచన శివకుమార్, కర్రోళ్ల రజిత మల్లేశం, జీర్కపల్లి నాగమణి నర్సింహులు, విస్లావత్ లక్ష్మీ చందర్, ఫీల్డ్ అసిస్టెంట్ శివకుమార్, సీఏ రజిత, నాయకులు పవన్ కళ్యాణ్, నరేష్, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రణాళిక లో భాగంగా మోకిలా తండా గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ



**రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి 6,జూన్ ( సామాజిక తెలంగాణ ).** 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం శంకరపల్లి మండలం మోకిలా తండా గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ సర్పంచి శాంతమ్మ బాబు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో వి. ప్రవీణ్ కుమార్ హాజరై పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ఎస్ ఐ ఆర్ ను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే తాండావాసులకు సురక్షితమైన త్రాగునీరును అందించాలని తెలిపారు. తండాలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ అధికారులు, ప్రజా ప్రతినిధులు చూపించాలన్నారు. రాబోయే వర్షాకాలంలో మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. సంబంధిత శాఖల వారీగా అధికారులతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నూతనంగా వచ్చిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ను సర్పంచి శాంతమ్మ బాబు నాయక్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కవిత, సెక్రెటరీ దివ్య,వార్డు సభ్యుల, పంచాయతీ సిబ్బంది, అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అరిగోస తప్పదా

**-చిన్నగనాపూర్ గ్రామ ప్రజలు లారీల కోసం ధర్నా**





**కొల్చారం, జూన్ 06( సామాజిక తెలంగాణ):-** రైతులు ఆరుగాలం కష్టపడి చమట నీరు గారి పోతుంటే రైతాంగము కన్నీటి పర్యంతం చెందుతుంది. అధికారుల అలసత్వం పై ఆగ్రహించిన రైతులు రోడిక్ కావాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ ప్రాథమిక సొసైటీ ముందు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై గ్రామ రైతులు లారీల కోసం శనివారం ఉదయం ధర్నా చేశారు. ఓవైపు వర్షాలు మరోవైపు లారీల కొరత ఇదేం గోస అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము వరి పంట పండించడమే పాపమా దేవుడా అంటూ వారి బాధను వెల్లబోసుకున్నారు. వరి పంటను కోసి రెండు నెలలు అవుతున్నప్పటికీ కూడా ఇప్పటివరకు ధాన్యము కొనుగోలు వద్ద, లారీలు లేక తూకం వేయడం లేదని తూకం వేసిన మూడువేల బస్తాలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లారీలు రాక ఒక తిప్పలు సాయంత్రం అయితే చాలు గుండె పగిలేలా బాధపడుతున్నామంటూ రైతులు తెలిపారు. ధర్నా చేసిన విషయము తెలుసుకున్న కొల్చారం ఎస్సై చిన్న ఘనాపూర్ గ్రామానికి చేరుకుని రైతులను శాంతించే ప్రయత్నం చేయగా రైతులు మాత్రం ఏ మాత్రం తగ్గకుండా రోడ్డుపైనే కూర్చున్నారు. వెంటనే ఎస్సై కొల్చారం తహసిల్దార్ తో మాట్లాడుతానని మీ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని అలాగే అన్లోడింగ్ అయ్యేలా లారీలు వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొబ్బిలి సందీప్ కుమార్, డైరెక్టర్ సోమ నర్సింలు, మాజీ వార్డు మెంబర్ కమ్మరి మల్లేశం, వడ్ల ఉదయ్ కిరణ్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**-వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ కలయిక**





**దౌల్తాబాద్,జూన్ 6 (సామజిక తెలంగాణ )** జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఆత్మీయ వాతావరణంలో శుభాకాంక్షల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. నాయకులు మంత్రి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాసేవలో మంత్రి మరింత ముందుకు వెళ్లాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, వైస్ చైర్మన్ మద్దెల స్వామి, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు పడాల రాములు, రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పేట సుధాకర్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యువజన నాయకులు జాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర గ్రామ నిర్మాణానికి కృషి చేయాలి:సర్పంచ్ ఉప్పల దాస్

**- మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి**



దౌల్తాబాద్ జూన్ 6 (సామజిక తెలంగాణ)
దౌల్తాబాద్ మండలంలోని గోవిందపూర్ గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్యం, మొక్కల నాటకం, వర్షాకాలంలో పంటల సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్రామాభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ సర్పంచ్ ఉప్పల దాస్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టి మంచి దిగుబడులు సాధించాలని తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పి. రాజు, స్పెషల్ ఆఫీసర్, ఏపీఎం మహిపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి, సీసీ సునీత, అంగన్‌వాడీ టీచర్ నికత్, ఆశా వర్కర్ లక్ష్మి, సీఏ సురేందర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాలువల్లో పూడిక తొలగింపు మురుగునీటి ప్రవాహానికి మార్గం

**- గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్.**



దౌల్తాబాద్ జూన్ 6(సామాజిక తెలంగాణ )
దౌల్తాబాద్ మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురికి కాలువలలో పూడికతీత పనులు గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ మురుగునీరు నిల్వ కాకుండా సాఫీగా ప్రవహించేలా హిటాచీ యంత్రంతో కాలువలలో పేరుకుపోయిన పూడికను తొలగిస్తున్నారు. ఈ పనుల ద్వారా పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీరు నిల్వ ఉండకుండా సాఫీగా ప్రవహించేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బుడ్డ రమేష్, ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, వార్డు సభ్యులు అల్వాల వంశి, తూర్పు శ్రీకాంత్, ముక్కెర రేణుక నరసింహులు, పాపగోని ప్రవీణ్ గౌడ్, కేంసారం నాగరాజు, తలారి నవనీత ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



మక్తల్ 06 జూన్ (సామాజిక తెలంగాణ)
ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని 16వ వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని అన్నారు ప్రపంచ పర్యావరణ పురస్కరించుకొని16వ వార్డు పరిధిలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పై అవగాహన పెంచుకొని మొక్కలు నాటి వాటిని పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్యాన్ని నివారించాలని సూచించారు కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్ మార్కెట్ డైరెక్టర్ శాలం నాయకులు రామ్ నారాయణ రవికుమార్ రాజశేఖర్ శంకర్ గంగాధర్ అత్తర్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ విష్ణు జాకీర్ తదితరులు పాల్గొన్నారు

# మంచానికే పరిమితమైన 75 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

**-మళ్లీ స్వతంత్రంగా నడిచేలా చేసిన మెడికవర్ వైద్యులు**
**-అద్భుతమైన వైద్య సేవలు అందించిన మెడికవర్ వైద్య బృందానికి అభినందనలు**
**-75 ఏళ్ల వయసులో మళ్లీ నడిచేలా చేయడం నిజంగా గొప్ప విజయం**
**-వాకర్‌ను మరో రోగికి దానం చేయడం ఎంతో గొప్ప మనసుకు నిదర్శనం**
**-ఆరోగ్య సేవల్లో మెడికవర్ మరోసారి తన ప్రతిభను చాటుకుంది**
**-డా. శశివర్ధన్ మరియు వైద్య బృందానికి హృదయపూర్వక అభినందనలు**









సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి
వయసు పెరిగిందంటే నడవడం కష్టమే అనే అపోహలను చెరిపేస్తూ, 75 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్ల మార్పిడి (బైలాటరల్ టోటల్ నీ రీప్లేస్‌మెంట్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి ఆయనకు మళ్లీ స్వతంత్రంగా నడిచే అవకాశం కల్పించినట్లు మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్ వైద్యులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రాఘవేంద్ర గత కొన్నేళ్లుగా రెండు మోకాళ్లలో తీవ్రమైన ఆస్టియోఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. దీంతో నడవడం, మెట్లు ఎక్కడం, కుర్చీ నుంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారాయి. వయసుతో పాటు థైరాయిడ్ సమస్య, గతంలో స్ట్రోక్ రావడం వంటి ఆరోగ్య సమస్యల కారణంగా శస్త్రచికిత్స చేయించుకోవడంపై ఆయన సందిగ్ధత వ్యక్తం చేశారు. అయితే సమగ్ర వైద్య పరీక్షల అనంతరం ఆర్థోపెడిక్ సర్జన్ డా. శశివర్ధన్ నేతృత్వంలోని వైద్య బృందం రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. శస్త్రచికిత్స అనంతరం మొదటి రోజే రోగిని నిలబెట్టి పూర్తి బరువుతో నడిపించారు. ప్రత్యేక ఫిజియోథెరపీ, పునరావాస చికిత్సలతో ఆయన కోలుకునే ప్రక్రియ వేగంగా సాగి, నెల రోజుల్లోనే ఎలాంటి సహాయక పరికరం లేకుండా స్వయంగా నడిచే స్థితికి చేరుకున్నారు. కోలుకునే సమయంలో ఉపయోగించిన వాకర్‌ను మరో రోగికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఆసుపత్రికి విరాళంగా అందించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా డా. శశివర్ధన్ మాట్లాడుతూ, ఆధునిక జాయింట్ రీప్లేస్‌మెంట్ సాంకేతికత, మెరుగైన నొప్పి నియంత్రణ విధానాలు, వ్యక్తిగత పునరావాస చికిత్సల వల్ల వృద్ధాప్యంలో కూడా అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని తెలిపారు. తీవ్రమైన మోకాళ్ల నొప్పిని వయసు సహజ లక్షణంగా భావించకుండా నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ మల్లేశ్ పాల్గొన్నారు. రాఘవేంద్ర కోలుకున్న తీరు, సరైన వైద్యంతో వృద్ధాప్యంలోనూ నొప్పిలేని జీవితం సాధ్యమని మరోసారి నిరూపించిందని వైద్యులు పేర్కొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా ఇర్రికుంట తండాలో ప్రత్యేక గ్రామసభ

రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి 6, జూన్ ( సామాజిక తెలంగాణ ).
99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శంకర్పల్లి మండలం ఇర్రికుంట తండాలో ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ........ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక వ్యర్థాలను వేరేవేరుగా సేకరించి నిర్వహించాలని సూచించారు. గ్రీన్ బుట్టలో తడి వ్యర్థాలు, బ్లూ బుట్టలో పొడి వ్యర్థాలు, రెడ్ బుట్టలో శానిటరీ వ్యర్థాలు, నల్ల రంగు బుట్టలో ప్రత్యేక వ్యర్థాలను వేరుచేసి గ్రామపంచాయతీకి అందించాలని తాండవాసులకు సూచించారు. రాబోయే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రజారక్షణ చర్యలపై చర్చించి తండా అభివృద్ధి కోసం తాండవాసులు అందరూ




సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సరిగ్గా లేకపోవడంతో, అలాగే లైట్లు లేక మేము చాలా ఇబ్బంది పడుతున్నామని స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సర్పంచ్ స్పందించి వారు పడుతున్న సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ పుష్పలతా, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారి చొరవతో నూతన మంచినీరు బోరు ఏర్పాటు



**-తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించిన**
**- గ్రామ సర్పంచ్ ఆంజనేయులు**



మక్తల్ 06 జూన్ (సామాజిక తెలంగాణ)
డాక్టర్ పర్ణిక రెడ్డి( ఎమ్మెల్యే) గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన- వార్డు ప్రజలు ఎలక్షన్ లో మాటిచ్చి మాట నెరవేర్చిన నాయకుడు (మాజీ డిసిసి అధ్యక్షులు) శివకుమార్ రెడ్డి నారాయణపేట జిల్లా నారాయణపేట మండలంలోని పేరపల గ్రామంలో ఎనిమిదో వార్డులో లో వార్డు ప్రజలు తాగు నీటి సమస్య గురించి వార్డు మెంబర్ బి లక్ష్మి గారు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గారి దృష్టికి తీసుకెళ్ళడంతో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుపోయి వెంటనే ఎమ్మెల్యే గారి చొరవతో ఆ కాలనీ వాసుల కోరిక మేరకు నూతన బోర్ వేయించడం జరిగింది నూతన బోరు ఏర్పాటు చేయడం జరిగింది నూతన బోరులో మంచినీరు పడడంతో స్థానికులతో కలిసి శనివారం నూతన బోరు ఏర్పాటు ప్రారంభించిన గ్రామ సర్పంచ్- ఆంజనేయులు ఉప సర్పంచ్ మోహన్ చారి రేణుక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ (మాజీ ఎంపిటిసి) రాంగోపాల్ బాలరాజ్ వెంకటప్ప గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు మరియు అంబేద్కర్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే మరియు కుంభం శివకుమార్ రెడ్డి గారికి మరియు మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# మన గ్రామం - మన బాధ్యత

**-పెగడపల్లిలో ఘనంగా ప్రత్యేక గ్రామసభ.**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 6, (సామాజిక తెలంగాణ),: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో 'మన గ్రామం - మన బాధ్యత' పేరిట పెగడపల్లి గ్రామపంచాయతీలో శనివారం ప్రత్యేక గ్రామసభ ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో జి సత్యనారాయణ హాజరై గ్రామస్తులతో మమేకమయ్యారు. గ్రామస్తులు, మహిళలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి కీలకమైన వర్షకాల సన్నద్ధత, సురక్షిత త్రాగునీరు, మన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ, వన మహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ మరియు వరదల నిర్వహణ అనే 7 అంశాలపై విస్తృతంగా చర్చించారు. వర్షాకాలంలో నీటి నిల్వ, ముంపు ప్రాంతాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మిషన్ భగీరథ నీటి సరఫరా, క్లోరినేషన్ పై దృష్టి, ఇంటింటి చెత్త సేకరణతో పాటు డంపింగ్ యార్డ్ నిర్వహణ, చెరువులు కుంటల పూడికతీత, వర్షపు నీటి సంరక్షణ, హరితహారం కింద మొక్కల పెంపకం, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల తొలగింపు, వరద ముంపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అంశంపై ప్రజలు సూచనలు, ఫిర్యాదులు చేయగా అధికారులు స్పందించి తక్షణ పరిష్కార మార్గాలు సూచించారు. సర్పంచ్ రామగిరి రామన్న మాట్లాడుతూ మన గ్రామం బాగుండాలంటే ప్రతి ఒక్కరి బాధ్యత ఉండాలని, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలంటే గ్రామసభ వేదికగా మనమే ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అధికారులు, ఎస్ హెచ్ జి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిసి రోడ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన 16వ వార్డు కౌన్సిలర్ ఆల్కూరి పావని



మక్తల్ 06 జూన్ (సామాజిక తెలంగాణ) తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ప్రత్యేక కృషితో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమలు చేపట్టడం జరుగుతుంది రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ఆదేశాల మేరకు నేడు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో శనివారం సిసి రోడ్లు డ్రైనేజీ పనులను వార్డు కౌన్సిలర్ ఆల్కూరి పావని పరిశీలించారు వార్డు పరిధిలో చేపట్టిన డ్రైనేజీ పనులు నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు పనుల విషయంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని అనుకున్న సమయాన్నికల్లా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్ మార్కెట్ డైరెక్టర్ శాలం నాయకులు రామ్ నారాయణ అల్కూరి రవికుమార్ రాజశేఖర్ గంగాధర్ శంకర్ జగదీష్ బాల్ రాజ్ హమీద్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ఓటమి కి గెలుపు తొలిమెట్టు
# రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



జూన్ 6, (సామాజిక తెలంగాణ),: హైదరాబాద్ గచ్చిబౌలి లో దాదాపు నెల పైగా సాగిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలకు మంత్రి ముఖ్య అతిథి గా హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఏప్రిల్ 24 నుండి జూన్ 7 వరకు జరిగిన ఈ సమ్మర్ క్యాంపు లో 600 మంది విద్యార్థులు పాల్గొనడం అభినశీదనీయమన్నారుప్రతీ సంవత్సరం వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు చిన్న చిన్న సమస్యలకు విద్యార్థులు మానసికంగా కుంగి పోతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులకు క్రీడలు మాత్రమే మానసిక, శారీరక ధ్రుడత్వాన్ని కలగ జేస్తాయని తెలిపారు.ఓటమికి కుంగిపోకుండా మళ్ళీ ఎలా విజయం సాధించాలనే కసి విద్యార్థులకు పెరగాలన్నారు.విద్యార్థులు ఫోన్ లకు అలవాటు పడకుండా మైదానాలకు అలవాటు పడాలని హితబోధ చేశారు మత్తు వదలి మైదానాలు చేరాలనే నినాదం తో ఈ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలియజేశారు ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్నీ మైదానాలను అభివృద్ధి చేసి మంచి నైపుణ్యం ఉన్న కోచ్ లను నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈసారి క్రీడలకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించిందని స్పష్టం చేశారు.సీఎం కప్ సెకండ్ ఎడిషన్ లో భాగంగా దాదాపు 3 లక్షల మంది పిల్లలు గ్రామీణ మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయి లో క్రీడలు ఆడారని మంత్రి పేర్కొన్నారు ఇప్పుడు 3వ ఎడిషన్ లో 5 లక్షల క్రీడాకారులను పాల్గొనేలా చేయడమే ధ్యేయం గా పెట్టుకున్నామని మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపు లో శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు తెలంగాణ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ శివసేనా రెడ్డి ఎంవీర్ గ్రూప్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఐటిఐలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

**-ప్రిన్సిపల్ జి.దేవానంద్**



మందమర్రి జూన్ 06: (సామాజిక తెలంగాణ): మందమర్రిలో ఐటిఐ 2026 - 27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో అడ్మిషన్ల కొరకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.దేవానంద్ తెలిపారు.ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్ ల లో ప్రవేశాల కోసం ఆన్ లైన్ లో వంద రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఐటిఐలో కోర్సులు ఎలక్ట్రీషన్,ఫీట్టర్,డీజిల్ మెకానిక్, డ్రాట్స్ మెయిన్ సివిల్,మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్,ఆటో మిషిన్, ఇండస్ట్రియల్ రోబోటిక్, బేసిక్ డిజైనర్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఎస్ ఎస్ సి,ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ధ్రువ పత్రాలు ఫోన్ నెంబర్ మెయిల్ ఐడి లలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ జి. దేవానంద్, తెలిపారు.

## పట్టణంలో భారీ వాహనాలపై ఆంక్షలు - ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**-ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య**



నల్గొండ బ్యూరో జూన్ 6 సామాజిక తెలంగాణ నల్లగొండ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ,పాఠశాలల ప్రారంభం దృష్ట్యా మరియు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు భారీ వాహనాలు లారీలు,ట్రాక్టర్లు,రాకపోకలపై ప్రత్యేక ఆంక్షలు అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియమాలను ప్రతి వాహనదారుడు కచ్చితంగా పాటించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు భారీ వాహనాల ప్రవేశాన్ని నియంత్రిస్తూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు భారీ వాహనాలకు పట్టణ పరిధిలో అనుమతి ఉండదని స్పష్టం చేశారు. నిర్ణీత సమయాలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే వాహనాలు నడిపేటప్పుడు లైన్ డిసిప్లిన్ పాటిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపరాదని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం, అనధికారిక పార్కింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అవసరమైతే డ్రైవింగ్ లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు."మీ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలి. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు.ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు ప్రజలను కోరారు.

## గ్రామసభలతో ప్రజా సమస్యలు పరిష్కారం

**-పచ్చదనం,పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**-ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ,వర్షపు నీటిని సంరక్షించుకోవాలి.**


**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**





(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి)జూన్-6 గ్రామ సభలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని,పచ్చదనం,పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారమవుతాయని గ్రామస్తులకు సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. పైపులైన్ల మరమ్మత్తులు,ఓ నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి తొలగించాలన్నారు.ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకుంటూ వర్షపు నీటిని సంరక్షించాలన్నారు. పచ్చదనం,పారిశుద్ధ్యం,తాగునీరు,వైద్యం వంటి వంటి చిన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన గ్రామాలే జాతీయస్థాయిలో అవార్డులు సాధిస్తున్నాయని వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,వసతులను సద్వినియోగం చేసుకొని సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. నిబంధనల మేరకు చెత్త నిర్వహణ చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్,బడిబాట గురించి వివరించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శిని ఆదేశించారు. ఇంచార్జి ఆర్డీవో వెంకటరెడ్డి మాట్లాడుతూ సర్ లో భాగంగా ఓటరు నమోదు జాబితా,మ్యాపింగ్ ప్రక్రియ గురించి వివరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఎంఈఓ ఆనందం,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి పూజలు



మందమర్రి జూన్ 06: (సామాజిక తెలంగాణ): మందమర్రి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఆలయ పూజారి శ్రీకర చారి ఆధ్వర్యంలో సంకష్టహర చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ.. ప్రతినెలకు ఒకసారి వచ్చే సంకష్టహర చతుర్థినాడు ఆలయంలో పూజలు నిర్వహించడం వల్ల మహిళలు తమ సౌభాగ్యాన్ని సుఖ సంతోషాలతో జీవిస్తారని ఆయన పేర్కొన్నారు. పూజల అనంతరం చంద్ర దర్శనం చేసుకొని మహిళలు తమ పూజను పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆలయంలో సందడి వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు,స్థానిక ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# వంగిన విద్యుత్ స్తంభాల గ్రామస్థుల్లో ఆందోళన

**- విద్యుత్ స్తంభాల వంపుతో భయాందోళనలు.**



దౌల్తాబాద్ జూన్ 6(సామాజిక తెలంగాణ ) దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలు వంగి ప్రమాదకర స్థితికి చేరుకోవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని విద్యుత్ లైన్ల స్తంభాలు గత కొంతకాలంగా వంగి ఉన్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు, గ్రామస్థులు ఆరోపించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా స్తంభాలు మరింతగా వంగిపోయాయని వారు తెలిపారు. దీంతో ఎప్పుడైనా స్తంభాలు కూలిపోయి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం సంభవించే ప్రమాదం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి వంగిపోయిన విద్యుత్ స్తంభాలను వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి గ్రామ ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# ఉపాధి హామీ కార్మికులకు ఉచిత అంబలి పంపిణీ

**- ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమానికి చెన్నోజు కుటుంబం చేయూత.**

**- దాతల సహకారంతో కొనసాగుతున్న ఉచిత అంబలి సేవకు చెన్నోజు కుటుంబం అండ.**



దౌల్తాబాద్, జూన్ 6 (సామజిక తెలంగాణ ) దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు నిర్వహిస్తున్న ఉచిత అంబలి, మిల్లెట్ జావా పంపిణీ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన చెన్నోజు సుదర్శన చారి--రాజమణి దంపతులు ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా, కుమారుడు చెన్నోజు శివశంకర్ చారి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ సహాయం అందించారు. మాదంశెట్టి ఉమాదేవి--భద్రయ్య దంపతులు దాతల సహకారంతో నిరంతరం నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలతో పాటు ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న సుమారు 300 మందికి ఉచితంగా అంబలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబలి పంపిణీ కార్యక్రమానికి అండగా నిలిచిన చెన్నోజు సుదర్శన చారి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజల తరఫున, కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షకుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చెన్నోజు సుదర్శన చారి--రాజమణి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు, చెన్నోజు శివశంకర్ చారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరికి, వారి కుటుంబ సభ్యులకు పార్వతీ--పరమేశ్వరుల ఆశీస్సులు, శ్రీ హనుమంతుని కృప ఎల్లవేళలా ఉండాలని కోరుతూ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా మంత్రి వివేక్ పెళ్లిరోజు వేడుకలు



మందమర్రి జూన్ 06: (సామాజిక తెలంగాణ): రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సరోజన దంపతుల పెళ్లిరోజు వేడుకలను మందమర్రిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచమికి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కాంగ్రెస్ నాయకుల మంద తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ నిరంతరం ప్రజాసేవలో ఉంటున్న వివేక్ వెంకటస్వామి ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గం ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులందరూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, మహిళ, యువజన, నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# "పిల్లలే మన భవిష్యత్తు .వారికి సమయం ఇవ్వండి, వారి ఆలోచనలను వినండి, ప్రోత్సహించండి"

**-టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్**

**ఘనంగా 'బాల పంచాయతీ' కార్యక్రమం..**

**-పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక**

**-బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాల పెంపుదలే లక్ష్యం..**








నల్లగొండ బ్యూరో, జూన్ 6 (సామాజిక తెలంగాణ) నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశానుసారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏ.హెచ్.టి.యు) బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాల పంచాయతీ' కార్యక్రమం ఘనంగా జరిగింది. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచన, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్ , జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్థాయి నుంచి పిల్లలకు ప్రజాస్వామ్య అవగాహన కల్పించడం, వారి అభిప్రాయాలను వినడం, గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరిచారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, బాలల భద్రత, విద్యా ప్రమాణాలు, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై బాలలు చర్చించారు. బాలలతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు, అవగాహన కార్యక్రమాలు, ప్రశ్నోత్తర సమావేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అభిలాషా బిష్త్ మాట్లాడుతూ.. పిల్లల హక్కులు, వారి భవిష్యత్ నిర్మాణం సమాజానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, ప్రతి తల్లి తండ్రి పిల్లలకు సమయం కేటాయిస్తూ వారి ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో మార్పు తీసుకురావాలని సూచించారు. అలాగే చిన్నారులు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని, సమాజంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "పిల్లలే మన భవిష్యత్తు. వారికి సమయం ఇవ్వండి, వారి ఆలోచనలను వినండి, ప్రోత్సహించండి" అని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుంచే పిల్లలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలమన్నారు. విద్యతో పాటు పిల్లల్లో సామాజిక అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. బాలలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. బాలల భద్రత, విద్య, మానసిక అభివృద్ధి కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామం లో బాలల సమస్యలు, రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగిస్థాన్ ఎన్జీఓ, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, సురక్షిత బాల్యం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో బాలల సాధికారత, సంక్షేమం కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏంపిడిఓ వేద రక్షిత, సీఐలు ఆది రెడ్డి, రాము, కరుణాకర్,ఎస్. ఐ అంజలి, రాజీవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, డీఈఓ సుశీందర్ రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ కృష్ణయ్య, చెర్లగౌరారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు 300 మందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో టిఆర్ఎస్ సభ్యత నమోదు కార్యక్రమం





(సామాజిక తెలంగాణ) జూన్ 6. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని మోర్తాడ్ మండల కేంద్రంలో యాప్ నిబంధనలతో రైతులకు యూరియా అందకుండా చేసే యూరియా యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి. రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ పునరుద్ధరించాలి కార్యకర్తల సంపూర్ణ మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వానన్ని డిమాండ్ చేస్తూ తీర్మానం చేయించిన బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి. దేవుళ్ళ మీద ఒట్టు వేసి మాట తప్పినోడివి నువ్వు రేవంత్ .. నీ ఛాలెంజ్ మాటలకూ విలువ లేదు, నీకు విలువ లేదు వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందా? ప్రభుత్వాన్ని నిలదీసిన వేముల ప్రశాంత్ రెడ్డి విద్యుత్ డిస్కమ్ ల విభజనతో రైతాంగానికి తీరని అన్యాయం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేసి ఉచిత విద్యుత్‌కు చెల్లుచీటి పాడేందుకే కాంగ్రెస్, బీజేపీల కుట్ర తెలంగాణను అగ్రస్థానంలో కేసీఆర్ నిలిపితే .. కాంగ్రెస్ పాలనలో మళ్లీ నాటి పాత రోజులే వచ్చాయి రైతు పక్షపాతి కేసీఆర్ పాలనకు.. కాంగ్రెస్ అవినీతి కుంభ కోణవిధానాలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా! కేసీఆర్ నిర్మించిన పచ్చని తెలంగాణను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్వంసం చేస్తుంది కేసీఆర్ 10 ఏళ్లలో తెచ్చిన అప్పు ?4 లక్షల కోట్లు అయితే..కాంగ్రెస్ 2.5 ఏళ్లలోనే 4 లక్షల కోట్లు తెచ్చారు.

# ఆచారి ప్రజల మనసు గెలిచిన నేత

**-ఘనంగా 60వ జన్మదిన వేడుకలు**



ఆమనగల్లు, జూన్ 6 (సామాజిక తెలంగాణ) జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి 60వ జన్మదిన వేడుకలు శనివారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రజల మనసులు గెలుచుకున్న నాయకుడని మాజీ జడ్పీటీసీ, రాష్ట్ర నాయకుడు కండె హరిప్రసాద్ కొనియాడారు. ఆమనగల్లులో నిర్వహించిన వేడుకల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీత ఆచారి, జిల్లా నాయకులు గోరటి నర్సింహా, చెక్కల లక్ష్మణ్, మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కెకె, మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు ధోలీ, ఎర్రవోలు మహేష్, మొక్తల వెంకటయ్య, సునీత ప్రశాంత్, నిరంజన్, కో-ఆప్షన్ సభ్యుడు అల్లాజీ గౌడ్, నాయకులు తోట గిరి యాదవ్, మల్లయ్య రాంపాల్ నాయక్, దుర్గయ్య, శ్రీకాంత్ సింగ్, మేడిశెట్టి శ్రీధర్, బాలు, గంగా రవి, కండె భాస్కర్, జానయ్య, పాతకోట శ్రీశైలం, ఆనంద్, వంశీ, యాదగిరి, శివ, పెద్దయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ మార్కెట్ ప్రారంభం పై బీఆర్ఎస్ ధ్వజం

**-కాంగ్రెస్ రీ-లాంచ్ డ్రామాలు అంటూ విమర్శలు**



**ఆమనగల్లు, జూన్ 6 (సామాజిక తెలంగాణ):** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిన కోహెడ అంతర్జాతీయ పండ్ల మార్కెట్ ప్రాజెక్టును ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకునేందుకు రీ--లాంచ్ డ్రామాలు ఆడుతోందని బీఆర్ఎస్ మండల పార్టీ తీవ్రస్థాయిలో విమర్శించింది .ఆమనగల్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అర్జున్ రావు, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ, "కోహెడ మార్కెట్ ఏర్పాటు క్రెడిట్ అంతా కేసీఆర్‌దే. గత ప్రభుత్వం చేసిన పనుల బోర్డులు మార్చి పాత ప్రాజెక్టులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతూ కాంగ్రెస్ కాలక్షేపం చేస్తోంది" అని ధ్వజమెత్తారు.వారు మాట్లాడుతూ, గతంలో కోహెడలో 200 ఎకరాలకు పైగా స్థలాన్ని కేటాయించి, అంతర్జాతీయ ప్రమాణాలతో డిజైన్లు సిద్ధం చేసి, రూ. 350 కోట్ల నిధులు కూడా మంజూరు చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విలువైన భూములపై రియల్ ఎస్టేట్ లాబీయింగ్ చేస్తోందని, పేదల భూములు లాగుకోవడమే ఎజెండాగా పనిచేస్తోందని ఆరోపించారు.బటాసింగారంలో ఫ్రూట్ మార్కెట్ కోసం కేటాయించిన 200 ఎకరాల భూములను రద్దు చేసి, ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో టీజీఐఐసీకి అప్పగించడం వెనుక పెద్ద భూకుంభకోణం ఉందని వారు విమర్శించారు. "చేతనైతే కొత్త ప్రాజెక్టులు తెచ్చి శంకుస్థాపనలు చేయాలి కానీ, ఈ రీ-లాంచ్ డ్రామాలు ఏంటి?" అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు వీరయ్య, సయ్యద్ ఖలీల్, అనంతుల సైదులు గౌడ్, చలిచీమల సతీష్, జంతుక కిరణ్, పరమేష్, సూరిగిమల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం



**మర్రిగూడ, జూన్ 6 (సామాజిక తెలంగాణ)** నేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం జరుగనుంది.నిపుణులైన వైద్యులు పరీక్షలు చేసి, మందులు ఉచితంగా అందిస్తారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరమైన వారిని హైదరాబాద్‌కు తీసుకెళ్లి ఉచిత శస్త్రచికిత్స చేసి తిరిగి తీసుకువచ్చే ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ తెలిపారు.50 ఏళ్లు పైబడిన వారు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, వాడుతున్న మందులతో ఉదయం 9 గంటలకు శిబిరానికి హాజరుకావాలని కోరారు.

## సీఎం సభకు భారీగా తరలిన రైతులు, నాయకులు



**ఆమనగల్లు, జూన్ 6 (సామాజిక తెలంగాణ):** కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి రైతులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆమనగల్లు, కడ్తాల, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుంచి సుమారు 100 బస్సులు, వాహనాలు కేటాయించి జన సమీకరణ చేపట్టారు.కడ్తాలలో డిసిసి ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, ఎంపీడీవో సుజాత, ఏవో కవిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యా నాయక్ల సమక్షంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి వాహనాల కాన్వాయిని ప్రారంభించారు.సభకు తరలిన రైతులు, మహిళలు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికు అనుకూలంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు చేగురి వెంకటేష్, బిక్షపతి, జవహర్లాల్ నాయక్, హీరా సింగ్, చెన్నయ్య, బాలరాజు, నరేందర్, కరుణాకర్ గౌడ్, మహేందర్, జాంగిర్ బాబా, తులసి రామ్ నాయక్, శంకర్ నాయక్, శ్రీనివాస్, జంగారెడ్డి, రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలో కలెక్టర్ పర్యటన

**-పరిశుభ్రత, సంక్షేమంపై దృష్టి**



**అచ్చంపేట, జూన్ 6 (సామాజిక తెలంగాణ):** జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ శనివారం అచ్చంపేట పట్టణ కేంద్రంలో పర్యటించారు.పట్టణ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, శానిటేషన్ పనులు, చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వహణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులు త్వరగా ఇళ్లలోకి వెళ్లేలా నిర్మాణాలను వేగవంతం చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తరువాత అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. పాముకాటు, కుక్కకాటు మందులు సహా అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ఆసుపత్రి పరిశుభ్రత, మందుల లభ్యత, సిబ్బంది హాజరుపై కఠినంగా సమీక్ష జరిపారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ ఆదేశించారు.

## పంటల మార్పిడే తెలంగాణ వ్యవసాయానికి దిశానిర్దేశం

**-రైతు సంక్షేమ కమిషన్ నివేదిక విడుదల**




**హైదరాబాద్, జూన్ 6 (సామాజిక తెలంగాణ)** రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలంటే పంటల మార్పిడి తప్పనిసరి అని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి స్పష్టం చేశారు.బీఆర్కే భవన్‌లో కమిషన్ రూపొందించిన నివేదికను విడుదల చేసిన ఆయన, గత పదేళ్లలో సంప్రదాయ, ఉద్యాన, కూరగాయల పంటల సాగు తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, పత్తి పంటలపై ఆధారపడటం రైతులకు ఇబ్బందులు కలిగిస్తోందని, ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహకాలు, గిట్టుబాటు ధరలు కల్పించాలని నివేదికలో ప్రతిపాదించారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కేవీఎన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్, భవానీ రెడ్డి, మెంబర్ సెక్రటరీ గోపాల్, స్పెషల్ అధికారి కేశవులు పాల్గొన్నారు.కోతుల బెడద నివారణకు సోలార్ ఫెన్సింగ్, కుటుంబ నియంత్రణ చర్యలు అవసరమని సూచించారు. పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలిపి దున్నడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని కమిషన్ సభ్యుడు గోపాల్ రెడ్డి తెలిపారు.రైతు సమస్యలను రాజకీయాలకు అతీతంగా చూడాలని, పప్పుధాన్యాలు, కందులు, కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశముందని నివేదికలో పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై స్పందించిన చైర్‌పర్సన్



**కల్వకుర్తి, జూన్ 6 (సామాజిక తెలంగాణ):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ పర్యటించారు.7, 8, 9, 10, 11, 12వ వార్డుల్లో ప్రజల సమస్యలను వార్డు సభ్యులు చైర్‌పర్సన్‌కు వివరించారు. అనంతరం 16వ వార్డులో రూ. 2 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కమిషనర్ మహమ్మద్ షేక్, కౌన్సిలర్లు ఎజాస్, కోడెల లలిత, గణేష్, చిత్తారి ఎల్లమ్మ, శ్రీను, చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి, కొల్లోజు రాజేష్, రామకాంత్ రెడ్డి, మక్బుల్, నాయకులు గోరేటి శ్రీను, కేశవులు, శివప్రసాద్, రెహనా, శివ, దున్న సురేష్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## మర్రిగూడలో విద్యుత్ అంతరాయంపై ప్రజల ఆగ్రహం

**-ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యంపై మండిపాటు**




**మర్రిగూడ, జూన్ 6 (సామాజిక తెలంగాణ):** మర్రిగూడ మండల కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం నుండి గత కొన్ని రోజులుగా ఎలాంటి నియంత్రణ లేకుండా విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతోంది . శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కనీసం 30 సార్లు పైగా కరెంటు అంతరాయం కావడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు .ప్రభుత్వ కార్యాలయాలు పనులు నిలిచిపోయాయి. పశువులకు నీటి కొరత, పంటలకు నీటి సరఫరా సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మర్రిగూడ, కొండూరు, వట్టిపల్లి, ఎరుగండ్లపల్లి, తమ్మడపల్లి, వాటర్ గ్రేడ్ ఫీడర్లలో విద్యుత్ నిలిపివేయడంతో త్రాగునీటి సమస్య కూడా ఉత్పన్నమైంది.ట్రాన్స్కో అధికారులు సమయపాలన పాటించకపోవడం, జిల్లా సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేయకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేపింది. "ఇలాంటి సమస్యలు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాలేదు. రేవంత్ ప్రభుత్వంలో మాత్రం ట్రాన్స్కో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు" అని మండల ప్రజలు ఆరోపించారు.తక్షణమే ఉపకేంద్రంపై తగు మరమ్మత్తులు చేపట్టాలని, ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చొరవ తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఆచారి జన్మదిన వేడుకలు



**మాడుగుల, జూన్ 6 (సామాజిక తెలంగాణ)** ఉద్యమాల ముద్దుబిడ్డ, పోరాట యోధుడు, బిజెపి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు శ్రీ తల్లోజు ఆచారి 60వ జన్మదినం మాడుగుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఘనంగా జరిగింది.జిల్లా కౌన్సిల్ సభ్యుడు సూదిని శివరాం రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్ సమక్షంలో జరిగిన ఈ వేడుకలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు తుమ్మేటి వెంకటరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు దండు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఎరుకలి కాటం గౌడ్, ఈర్లపల్లి మధు, సీనియర్ నాయకుడు గజ్జ నిరంజన్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు పల్లేటి జగన్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఆదిమళ్ళ గిరి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బెల్లంకొండ కృష్ణ, మండల బూత్ అధ్యక్షుడు ఎం. శేఖర్, మహిళా మోర్చా నాయకురాలు సుగుణమ్మ, దళిత మోర్చా నాయకుడు పల్లేటి శివ తదితరులు పాల్గొని ఆచారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు




మెదక్, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
మెదక్ మండలంలోని వెంకటపూర్ గ్రామంలో మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించేందుకు షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ లింగం మాట్లాడుతూ, "గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే పూర్తి సమాచారం ఇవ్వకూడదు. ఎలాంటి సమస్యలు ఎదురైనా భయపడకుండా వెంటనే షీ టీమ్ లేదా పోలీసులను సంప్రదించాలి" అని సూచించారు. గ్రామ సర్పంచ్ యాదరిగౌడ్ మాట్లాడుతూ, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఉపసర్పంచ్ స్వాతి శ్రీకాంత్ మహిళలు తమ హక్కులు తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ మహిళలు, యువతులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో హాజరై షీ టీమ్ సేవలపై ఆసక్తిగా తెలుసుకున్నారు.


# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన నాయకులు



ఆమనగల్లు, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ను శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలకూర్ల రవికాంత్ గౌడ్, ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక అధ్యక్షుడు చందోజి తదితరులు పీసీసీ చీఫ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ, "పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలి. రాబోయే రోజుల్లో భర్తీ చేయబోయే నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ పదవుల్లోనూ కష్టపడిన వారికి ప్రాధాన్యత కల్పించాలి" అని కోరారు. ఈ వినతిపై పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ, "పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది" అని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

# డోన్ సబ్ డివిజన్ పరిధిలో నేరాల సమీక్ష

**-జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలు**



నంద్యాల, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం డోన్ సబ్ డివిజన్ నేరాల సమీక్ష సమావేశం జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు, కేసుల పురోగతి, నేరాల నియంత్రణపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ, "చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి. మహిళలు, చిన్నపిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదు. అవసరమైతే రౌడీ షీట్స్ ఓపెన్ చేయాలి" అని ఆదేశించారు. ప్రతి కేసును పారదర్శకంగా, వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరగాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, క్యాట్ ఐస్, రోడ్డు బోర్డర్ లైన్స్ ఏర్పాటు చేయాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. "పోలీస్ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకుంటాం. నేరరహిత సమాజ స్థాపనకు అంకితభావంతో పనిచేయాలి" అని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డోన్ ఎస్డీపీఓ శ్రీనివాస్, సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ వంగరి సత్తయ్య

**-సంతాప సభలో విప్లవ జోహార్లు**




నల్లగొండ, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
చర్లపల్లి మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ, సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ వంగరి సత్తయ్య స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్గొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్లో జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ, "నిజాయితీగా, కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన వ్యక్తి కామ్రేడ్ సత్తయ్య. ఎర్రజెండాను వీడకుండా పేదలకు వెలుగులు నింపిన గొప్ప నాయకుడు" అని కొనియాడారు. గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్‌గా, ఎంపీటీసీగా చేసిన సేవలను గుర్తుచేశారు. సత్తయ్య సతీమణి పార్వతమ్మ కమ్యూనిస్టు కార్యకర్తలకు అన్నం వండి పెట్టిన త్యాగాన్ని, కుమారుడు వంగరి రమేష్ తండ్రి ఆశయబాటలో నడవాలని సూచించారు. సభ ప్రారంభానికి ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు.
సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు సయ్యద్ హాశం, ఊట్కూరి నారాయణరెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, కార్పొరేటర్ దొడ్డి రమేష్, ఎల్‌పిటి మార్కెట్ చైర్మన్ జిల్లా బిక్షం, మాజీ జడ్పీటీసీ నామిని గోపాల్, శాఖ కార్యదర్శి పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాపోలు జయలక్ష్మి రవీందర్, మాజీ సర్పంచ్ ఎన్న నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కుటుంబ సభ్యులు జయలక్ష్మి, కుమార్తెలు గంజి భాగ్యవతి--గోపాల్, తాటి పద్మావతి, తిరందాస్ ధనలక్ష్మి, అలాగే పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, అద్దంకి నరసింహ, కన్నేకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చర్లగౌరారం లో ఘనంగా బాల పంచాయితీ

**-ముఖ్య అతిథులుగా టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిష్ట్ ఐపీఎస్ ,జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్**






కనగల్ ,జూన్ 06 (సామాజిక తెలంగాణ)
నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాల పంచాయతీ' కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్ట్, కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, బాలల భద్రత, గ్రామాభివృద్ధి వంటి పలు సమస్యలపై తమ అభిప్రాయాలను అధికారుల ముందు ధైర్యంగా వ్యక్తపరిచారు. అతిథులు మాట్లాడుతూ పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామస్థాయి నుంచే పిల్లలకు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించి, వారిని భాగస్వాములను చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు వేరే దేశ భవిష్యత్తు వారి ఆలోచనలు ప్రాధాన్యం ఇవ్వాలని బాలల భద్రత, విద్య, మానసిక అభివృద్ధి కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో యంగిస్థాన్, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని బాలల హక్కులు, సురక్షిత బాల్యంపై చిన్నారులకు అవగాహన కల్పించారు బాలల సాధికారిక గ్రామీణ వేదిక కార్ నిలిచిన ఈ కార్యక్రమంలో మూడు వందలకు పైగా గ్రామస్తులు మహిళా సంఘాల ప్రతివీధులు యువత పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాం రెడ్డి, ఎంపీడీఓ వేద రక్షిత, సీఐలు, ఆదిరెడ్డి రాము కరుణాకర్ ఎస్ఐలు, రాజీవ్ రెడ్డి అంజలి. జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, రాజు రెడ్డి ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ-ప్రైవేట్ కళాశాలల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ డిమాండ్

**-వినతిపత్రం అందజేసిన జిల్లా కన్వీనర్ మొక్తాల శాంతన్**




నాగర్‌కర్నూల్, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈవో వెంకట్ రమణ)కు జూనియర్ కళాశాలల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మొక్తాల శాంతన్ మాట్లాడుతూ, "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ల్యాబ్ సదుపాయాలు లేక విద్యాభ్యాసం దెబ్బతింటోంది. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం హాస్టల్ వసతి కల్పించాలి" అని డిమాండ్ చేశారు. అలాగే ఖాళీగా ఉన్న బోధన సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేసి నాణ్యమైన విద్య అందించాలన్నారు. ప్రైవేట్ కళాశాలలు విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. "ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా, సరైన అనుమతులు లేకుండా కొన్ని కళాశాలలు నడుస్తున్నాయి. కనీస మౌలిక వసతులు లేకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు. మెటీరియల్స్, ప్రత్యేక కోచింగ్ పేర్లతో వేలాది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు" అని శాంతన్ ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజుల వసూళ్లను అరికట్టి విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, శివ, నితీష్, మల్లేష్, విష్ణు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు భారీగా తరలిన రైతులు, మహిళలు




ఆమనగల్లు, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న పండ్ల మార్కెట్ శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ఆమనగల్లు మండలం నుంచి రైతులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 19 బస్సులు, ఇతర వాహనాలు కేటాయించారు. ఆమనగల్లులో ఎంపీడీవో జయరాం విజయ్, మండల పార్టీ అధ్యక్షుడు జగన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు మానయ్య, ఏవో శ్రీనివాస్ గౌడ్ల సమక్షంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు బస్సులను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలలో పెద్ద ఎత్తున రైతులు, మహిళలు సభకు తరలి వెళ్లారు.

# ఆమనగల్లు పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులు

**-దరఖాస్తులకు ఆహ్వానం**

ఆమనగల్లు, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
ఆమనగల్లు, విఠాయిపల్లి పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ పాండు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్ పాసైన మహిళలు అర్హులు కాగా, టీసీసీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులైన స్థానికులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీలోగా ఎంఆర్సీ భవనంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## జాతీయ స్థాయి మెరిట్ స్కాలర్షిప్‌కు సుల్తానాపూర్ విద్యార్థి ఎంపిక

**-తిప్పారపు అశ్విత్ ప్రతిభకు గుర్తింపు**



ఎలిగేడు, జూన్ 6 (సామాజిక తెలంగాణ)
ఎలిగేడు మండలంలోని సుల్తానాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి తిప్పారపు అశ్విత్ జాతీయ స్థాయి లినేషనల్ మీన్స్-కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఎంఈవో నరేంద్ర మాట్లాడుతూ, "ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్ పథకంలో అశ్విత్ ఎంపిక కావడం గర్వకారణం" అని తెలిపారు. ఎంపికైన విద్యార్థికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.12,000 చొప్పున మొత్తం రూ.48,000 నేరుగా బ్యాంకు ఖాతాలో జమ కానున్నాయి. అశ్విత్ విజయాన్ని సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, ఉపసర్పంచ్ తానిపర్తి రమేష్ రావు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## పోలీసుల వివరాల ప్రకారం



సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 06
ఈ నెల 2 తేదీన తండ్రి జలపతిరెడ్డి కుమారుడిని కళాశాల హాస్టల్‌లో దింపి వెళ్లారు. గురువారం రాత్రి స్టడీ అవర్ ముగిసిన తర్వాత గదికి వెళ్లిన సహ విద్యార్థులు, దేవేంద్ర రెడ్డి బెడ్‌కు టవల్ కట్టి ఉరివేసుకుని ఉండటాన్ని గుర్తించి వెంటనే హాస్టల్ వార్డెన్‌కు సమాచారం అందించారు. అనంతరం అతడిని సమీపంలోని హాస్పిటల్ కు తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కళాశాల ప్రాంగణం ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. కుమారుడి మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. చదువులో రాణిస్తున్న విద్యార్థి ఎందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడనే ప్రశ్న అందరినీ కలవరపెడుతోంది. హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహ విద్యార్థులను విచారిస్తూ ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనకు గల కారణాలు తెలియరాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దర్యాప్తు పూర్తయ్యే వరకు ఎలాంటి ఊహాగానాలు చేయవద్దని పోలీసులు సూచిస్తున్నారు. మెరిట్ విద్యార్థి అకాల మరణం విద్యార్థి లోకాన్ని కలచివేసింది. చదువులో ఒత్తిడి, వ్యక్తిగత కారణాలా? లేక మరేదైనా అంశమా? అన్న కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## కారు-బొలెరో ఢీకొని వ్యక్తి మృతి



చిట్యాల జూన్ 06 సామాజిక తెలంగాణ.
చిట్యాల గ్రామ శివారులో భువనగిరి రోడ్ లో కారు బొలెరో వాహనం డి కొట్టడంతో షేక్ జావేద్ భాష (38) మృతి చెందడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చిట్యాల గ్రామానికి చెందిన గౌస్మియా కుమారుడు తన కుటుంబ సభ్యులతో కలిసి రామన్నపేటలోని జెపి గార్డెన్స్‌లో జరుగుతున్న బంధువుల పెళ్లికి హాజరయ్యేందుకు స్కోడా కారులో బయలుదేరారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో చిట్యాల గ్రామ శివారులోని మూలమలుపు వద్ద ముందు వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా భువనగిరి వైపు నుండి చిట్యాలకు వస్తున్న బొలెరో వాహనాన్ని వీరి కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు పల్టీలు కొట్టడంతో అందులో ఉన్న బాసిత్ బావ, ఖమ్మం జిల్లాకు చెందిన షేక్ జావేద్ భాషాకు తలకు కాళ్లకు చేతులకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతిచెందాడు. అదే కారులో ఉన్న షేక్ రియాజ్, షేక్ షాకీర్‌లకు కూడా గాయాలయ్యాయి. ఈ ఘటనపై మృతుని భార్య షేక్ నభిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి పరిశోధిస్తున్నారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఏర్పాటు

**-చైర్మన్ గా ఇఫ్టూ షేక్ షావలి, కన్వీనర్ గా సిపిఐ ఉమామహేష్.**



జవహర్ నగర్ సామాజిక తెలంగాణ.
దంపింగ్ యార్డు సమస్యపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం. గౌరవ సలహాదారులు మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, ఉపసర్పంచ్ రావల్ కోల్ నర్సింహ్మా గౌడ్, కల్లెపల్లి సదానందం. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డును ఎత్తివేయాలని ముక్త కంఠంతో వివిధ రాజకీయ, పార్టీలు, మీడియా మిత్రులు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు డిమాండ్ చేశారు. 2026, జూన్-06, శనివారం రోజు జవహర్ నగర్, కీసర సర్కిల్ పరిధిలో గల బాలాజీనగర్, దళిత సంక్షేమ భవన్ లో ఇఫ్టూ షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, ఐ.ఎఫ్.టి.యు. శివబాబు, టియుసిఐ వి.ప్రవీణ్ అధ్యక్షతన డంపింగ్ యార్డు సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ మాజీ ఎంపీటీసీ తోటపల్లి శంకర్, సిపిఎం శివన్నారాయణ, బీఎస్పీ బిర్రుయాకస్వామి, మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ కొండల్ ముదిరాజ్, ఆలూరి రాజశేఖర్, తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్)లలిత యాదవ్, తెలంగాణ జనసమితి భద్రగామి అంజనేయులు, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అనురాధ, జయసుధ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గద్దం సదానందం, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, ముస్లిం కమిటీ పాషామీయా, బహుజన సత్త సింగరాయ గౌడ్, సిఎంఎస్ జయ, అల్లూరి సావిత్రి, పికెఎం జాన్, పిడిఎం చంద్రమౌళి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునిత, పిఓడబ్ల్యూ స్వరూప, లక్ష్మీ, బూడిద వెంకటేష్, ప్రతాప్, యాదగిరి, రాణి, శంకర్, లక్షీనర్సింహ్మా కాలనీ లక్ష్మణ్, దున్నపోతుల నర్సింహ్మా, తుమ్మరాణి, నర్సింగరావు శాంతినగర్ సుబ్రమణ్యం తదితరులు పై కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భవిష్యత్ కార్యచరణలో బాగంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఏర్పాటు చేశారు. గౌరవ సలహా దారులుగా మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, ఉపసర్పంచ్ ఆర్. నర్సింహ్మా గౌడ్ మరియు కల్లెపల్లి సదానందం, కమిటీ చైర్మన్ గా ఇఫ్టూ షేక్ షావలి, కన్వీనర్ గా సిపిఐ ఉమామహేష్, కోశాధికారి శివబాబు, కో కన్వీనర్లుగా మేకల కావ్య, కొండల్ ముదిరాజ్, ఆలూరి రాజశేఖర్, శివన్నారాయణ, లలిత యాదవ్, ఆంజనేయులు, అనురాధ, గద్దం సదానందం, వై.మల్లేష్, ప్రఫుల్ రాంరెడ్డి, పాషామీయా, సింగరాయ గౌడ్, యాకస్వామి తీసుకోవడం జరిగిందని నిర్వాహణ కమిటి ప్రకటించింది. ప్రజాసంఘాలు, కుల సంఘాలు, బస్తీ సంఘాలు మరియు సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు కమిటీ సభ్యులుగా కొనసాగుతారని గుర్తుచేశారు. గాలి, నీరు, భూమి కలుషితం చేసిన డంపింగ్ యార్డును ఎత్తివేయాలని, జవహర్ నగర్ ప్రాంతంలో చాలా బస్తీలలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు సరఫరా, 100 పడకల ఆసుపత్రి లాంటి తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. లేని యెడల డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగబోయే ప్రజా ఆందోళనలకు ప్రభుత్వమే నైతిక భాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వ అదికారులకు, పాలకులకు ఈ సందర్భంగా పలువురు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-హుగ్గెల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి**
**-హుగ్గెల్లిలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ.**




జహీరాబాద్ జూన్/సామాజిక తెలంగాణ న్యూస్ జూన్ 06
మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ గ్రామ సభ ఘనంగా జరిగింది. సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, డిఎస్పీ సైదా,ఎస్ఐ కాశీనాథ్ గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. గ్రామ సభలే ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఉత్తమ వేదికలని విద్య, వైద్యం పారిశుద్ధ్యం వంటి రంగాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని వారు స్పష్టం చేశారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, అంటువ్యాధుల నివారణకు ప్రతి కుటుంబం తడి-పొడి చెత్తను వేరుగా సేకరించాలని, గ్రామాల్లో సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులకు పంట మార్పిడి విధానాలు, వ్యవసాయ శాఖ సూచించే శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతులు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. అలాగే, ఓటరు జాబితా సవరణలో అర్హులైన ప్రతి ఒక్కరూ పేరు నమోదు చేసుకోవాలని, మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ఆపద సమయంలో వినియోగించుకోవాలని డిఎస్పీ సైదా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా ఆహారం పంపిణీ

**-మలబార్ గ్రూప్ ఆధ్వర్యంలో 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమం**




హైదరాబాద్, జూన్ 06 సామాజిక తెలంగాణ.
ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా మలబార్ గ్రూప్‌కు చెందిన 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమం, ప్రతిరోజు భోజన పంపిణీ ద్వారా వీధి నిరాశ్రయులు, బలహీన వర్గాల జీవితాల్లో వచ్చిన మార్పులను వెల్లడించింది. థనల్ సంస్థ సహకారంతో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ఆహారంతో పాటు వైద్య సహాయం, ఆశ్రయం, పునరావాసం, కుటుంబాలతో పునః కలయిక వంటి అవకాశాలు కల్పించినట్లు నివేదిక పేర్కొంది. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పీ.అహమ్మద్ మాట్లాడుతూ నిరంతరంగా అందించే ఒక భోజనం విశ్వాసాన్ని పెంపొందించి, పునరావాసం, ఆరోగ్య సేవలు, గౌరవప్రదమైన జీవితం పునరుద్ధరణకు మార్గం చూపుతుందని అన్నారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం భారత్‌లోని 20 రాష్ట్రాలతో పాటు 9 దేశాల్లో అమలవుతూ, 1.43 లక్షల మందికి పైగా లబ్ధిదారులను చేరుకుందని తెలిపారు. ఆకలి నిర్మూలన, ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత వంటి రంగాల్లో మలబార్ గ్రూప్ తన సామాజిక బాధ్యత కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.

# నేడు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపు

**-ప్రజలందరు ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి**

**చండూర్ జూన్ 06 సామాజిక తెలంగాణ.**
స్టార్ హాస్పిటల్స్ హైదరాబాద్ వారిచే ఉచిత మెగా క్యాన్సర్ క్యాంప్: చండూరు మున్సిపాలిటీ లో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గారి సహకారంతో ఆదివారం నాడు స్టార్ హాస్పిటల్స్ హైదరాబాదు వారిచే చండూరు వాస్తవ్యులు డాక్టర్ చిలుకూరి రామకృష్ణ ప్రసాద్ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు మరియు డాక్టర్ శిరీష బ్రెస్ట్ శస్త్ర శిక్షిస్తా నిపుణులు గార్లచే ఉచిత మెగా క్యాన్సర్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం నందు సాధారణ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ



ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్, తల, మెడ క్యాన్సర్ లాంటి వాటిని స్క్రీనింగ్ మరియు ఇట్టి క్యాన్సర్ పరీక్షలకు విరామయి స్కాన్, పాప్ సమీర్ టెస్ట్, జఖ లాంటి టెస్టులు అవసరమైన వారికి ఉచితంగా అందించబడతాయి. ఈ క్యాంపు నందు సిగరెట్, బీడీ అలవాటు ఉన్నవారికి, పాన్, గుట్కా, జర్దా, వక్కలు నమిలే వారికి, కుటుంబంలో క్యాన్సర్ హిస్టరీ ఉన్నవారు, రక్తహీనత కలిగిన వారు, మలంలో రక్తము లేదా రక్త చారికలు వచ్చేవారు, అధిక మలబద్ధకం ఉన్నవారు, ఆకలి మందగించడం, బరువు తగ్గేయడం, దగ్గినప్పుడు తెమడలో రక్తం పడేవారు, రెగ్యులర్గా ఆల్కహాల్ తీసుకునేవారు, మూత్రంలో రక్తం పడేవారు, అధిక తలనొప్పి, వాంతులు, చూపు మందగించడం మొదలైన లక్షణాలు ఉన్నవారు ఈ క్యాంపు నందు డాక్టర్లను సంప్రదించాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరి వెంట కర్నాటి శ్రీనివాసులు, చిలుకూరి అశోక్ ఉన్నారు .

# వార్డు సమస్యల పరిష్కారానికి కృషి మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్



**చిట్యాల జూన్ 06 సామాజిక తెలంగాణ.**
చిట్యాల పట్టణంలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం నాడు 3,11,12 వార్డులలో వార్డు సభలు నిర్వహించడం జరిగినది.ఈ సమావేశాలకు మునిసిపల్ చైర్‌పర్సన్ పందిరి గీత రమేష్ పాల్గొని మాట్లాడుతూ వార్డు సభలలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన అంగన్‌వాడీ భవన ఏర్పాటు,ప్రతిరోజూ చెత్త బండి పంపించడం,శ్రీరాం నగర్‌లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటు,పెద్ద మురుగు కాలువ పరిశుభ్రం సమస్యలతో పాటు గణేష్ మండపం వద్ద వీధి దీపాలు,డ్రైన్ లీకేజీలు,అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ తీగల పునరుద్ధీకరణ,కొత్త కరెంట్ పోల్స్, యోగా సెంటర్ కాంపౌండ్ వాల్ నిర్మాణం,వాటర్ ప్లాంట్ ఏర్పాటు లాంటి సమస్యలను స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం అలాగే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు,కౌన్సిలర్లు గాలి యాదమ్మ లింగయ్య, మునగాల సందీప రాం రెడ్డి, నాగిళ్ల సుధాకర్,కో ఆప్షన్ సభ్యులు ఎస్ కె సహజది ఇబ్రాహీం,మునిసిపల్ కమీషనర్ గురు లింగం,వార్డ్ ప్రజలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక "పర్యావరణ వారోత్సవములు

**చండూర్, జూన్ 06 సామాజిక తెలంగాణ.**
చండూరు మున్సిపాలిటీలో రెండు, ఎనిమిదో వార్డులు లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా పర్యావరణ వారోత్సవముల సభలు నిర్వహించారు. వైస్ చైర్మన్ భూతరాజు దశరథ మాట్లాడుతూ, "ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేసి, పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని. తాగునీటి సంరక్షణ, వర్షపు నీటి సేకరణ, డ్రైన్ల శుభ్రత, రహదారుల నిర్వహణ, వీధి దీపాల సక్రమ నిర్వహణ వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు." 2వ వార్డు కౌన్సిలర్ బుషిపాక వాసు, మాట్లాడుతూ వార్డులో ఈ మద్య చేపట్టిన కంపచెట్ల తొలగింపు, విధిదీపాల ఏర్పాటు గురించి తెలియజేసారు అలాగే కాలువల్లో చెత్త వేయకూడదు అని, ప్రజలు కూడా పరిశుభ్రత విషయంలో భాద్యతగా ఉండాలని, భూగర్భ



జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఏర్పాటు చేసుకోవాలని అయన తెలియజేసారు. చండూరు ASI మాట్లాడుతూ, ఇటీవల కాలంలో విద్యార్థులు మరియు యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల పిల్లల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. చెడు స్నేహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, తల్లితండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వంటి కారణాల వల్ల కొందరు పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమములో భాగంగా కరపత్రాలు పంపిణి చేయడం జరిగింది. వార్డ్ ఆఫీసర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరెగూడెంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ



**చిట్యాల జూన్ 06 సామాజిక తెలంగాణ.**
చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో సర్పంచ్ నాగంపల్లి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీఓ అనుముల కోటేష్ పాల్గొని, సర్పంచ్‌తో కలిసి మొక్కలు నాటి అనంతరం మాట్లాడుతూ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్థులందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఘన వ్యర్థాల సమర్థవంతమైన నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జుంజి రాజు, గ్రామ కార్యదర్శి శారద, వార్డు సభ్యులు రాచమల్ల మహేష్, అనిత, లడే అనిత, నందిపాటి శీను, సప్పిడి విజయలక్ష్మి, గ్రామ జీపీఏ రాణి, విద్యుత్తు లైన్‌మెన్ నరసింహ, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు .

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**-మునుగోడు మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్**



**మునుగోడు, జూన్ 6 సామాజిక తెలంగాణ.**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ (DCC) అధ్యక్షుడు బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం ఆయన నివాసంలో పలువురు రాజకీయ ప్రముఖులు, పార్టీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలుఅందజేశారు.ఇందులో భాగంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ ముఖ్య నాయకుడు ఎండి రహీంషరీఫ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రహీంషరీఫ్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో, ప్రజా సేవలో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో భాగంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు మైనార్టీ విభాగ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రియతమ నాయకుడికి అభినందనల వర్షం కురిపించారు .

# ఫ్యూచర్ సిటీలో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



**మహేశ్వరం, జూన్ 6 సామాజిక తెలంగాణ.**
ఈ నెల 10వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్), మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి (టీకేఆర్), టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి (డీబీఆర్) తదితర నాయకులతో కలిసి కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అవసరమైన అన్ని చర్యలను సమన్వయంతో చేపట్టాలని సంబంధిత నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీసీసీ కార్యదర్శి అమరేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కృష్ణ నాయక్, సరికొండ మల్లేష్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ శ్రీధర్, సామిడి గోపాల్ రెడ్డి, అల్లే కుమార్, ఐఎన్‌టీయూసీ నాయకుడు నడికుడి శివ, బొక్క బోర్డును భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ యాదయ్య, శివగల యాదయ్య, సురేందర్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మదనపాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, దంతోజు నరసింహాచారి, రజనీకాంత్, నిరంజన్, వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు లో పేకాట రాయుళ్ల అరెస్ట్



**చండూర్, జూన్ 06 సామాజిక తెలంగాణ.**
నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరులో పేకాట ఆడుతున్న వారిని శుక్రవారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు.. స్థానిక ఓ లాడ్జ్ కొంత మందిపేకాట ఆడుతున్నట్లుగా సమాచారం రావటంతో చండూరు ఎస్సై సెలవులో ఉండడంతో గట్టుప్పల్ ఎస్సై సంజీవరెడ్డి, చండూరు హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు వెళ్లి రైడ్ చేశారు..పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేయటంతో పాటు వారి వద్ద ఉన్న క్యాష్ ను స్వాదీన పరుచుకున్నారు..ఎక్కడైన ఎవరైన పేకాట ఆడటంతో పాటు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లుగా సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు..

## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కోసం సమన్వయ సమావేశం నిర్వహణ



రామన్నపేట, జూన్ 06 సామాజిక తెలంగాణ.
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం సీనియర్ సివిల్ జడ్జి–కమ్–చైర్మన్ మండల న్యాయ సేవల కమిటీ జి. సబిత అధ్యక్షతన జరిగింది. రాబోయే 20 జూన్ 2026 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయుటకు అవసరమైన చర్యలు, రాజీ ద్వారా పరిష్కరించదగిన కేసులను గుర్తించడం, సంబంధిత పక్షాలకు అవగాహన కల్పించడం, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో తమ వివాదాలకు శాశ్వత పరిష్కారం పొందవచ్చని, సంబంధిత అధికారులు పోలీసు శాఖ సిబ్బంది పూర్తి సహకారం అందించాలని సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష , అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్న కుమారి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి. సత్తయ్య, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, రామన్నపేట సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, అడ్డగూడూరు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు .

## ప్రభుత్వ భూములను కాపాడండి

**- గ్రామ కంఠం, చెరువు శిఖం, కుంటల భూములను కాపాడండి**
**నీర్నెముల గ్రామ ప్రజలు**



రామన్నపేట , జూన్ 06 సామాజిక తెలంగాణ.
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామంలో గ్రామ కంఠం భూములు కబ్జాకు గురవుతున్నాయని, ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో సర్వే చేసి ఆ భూములను కాపాడాలని నీర్నెముల గ్రామ ప్రజలు అన్నారు. శుక్రవారం నీర్నెముల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక గ్రామ సభ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్ కు గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో వున్న గ్రామ కంఠం, చెరువు శిఖం, కుంటల భూములను కొందరు అక్రమంగా ఆక్రమించి పంటలు పండించుకుంటున్నాను వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను సర్వే చేసి కాపాడాలని గ్రామ ప్రజలు కోరారు .

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రారంభం

**-గుర్రంపోడులో వైభవంగా ప్రారంభోత్సవం**
**భారీగా తరలివచ్చిన శ్రేణులు**



గుర్రంపోడు, జూన్ 06,సామాజిక తెలంగాణ.
గుర్రంపోడు మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో బొడ్రాయి ఎదురుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి నూతన క్యాంపు కార్యాలయాన్ని శనివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. కార్యాలయంలో గోపాల్ రెడ్డి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి అధికారికంగా ప్రారంభించారు. .ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల సమస్యలను త్వరితగతిన తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడానికే ఈ క్యాంపు కార్యాలయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి ఈ కార్యాలయం ప్రధాన వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మండల ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కునుకుంట్ల రాజేష్ రెడ్డి, తేలుకుంట్ల కురుమారెడ్డి, వేముల యాదయ్య, వార్డు సభ్యులు షేక్ అమీర్, మేక రఘుపతి రెడ్డి, వెలదండ వెంకట్ రెడ్డి, వెలదండ పిచ్చిరెడ్డి, యమ్మని సతీష్ వర్మ, నల్ల శ్రీరాములు, నామిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, అందుగుల స్వరణ్ తదితర ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కోహెడ ఫ్రూట్ మార్కెట్ వాస్తు దోషం ఉంది ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





తుర్కయంజాల్, జూన్ 06 సామాజిక తెలంగాణ.
కోహెడ ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపనపై టీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మండిపాటుబి 115 మంది రైతుల జీవనం ప్రశ్నార్థకం – నష్టపరిహారం లేకుండా భూములు లాక్కోవడం దారుణంబి మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంచలన ఆరోపణలు కోహెడలో ప్రపంచ స్థాయి ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపనపై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ పలు సంచలన విషయాలు వెల్లడించారు. 115 మంది రైతులకు అన్యాయం: తరతరాలుగా 115 మంది రైతులు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములను మార్కెట్ పేరుతో ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా లాక్కోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు పైసా ఇవ్వకుండా ఫౌండేషన్ వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సర్వే నెంబర్ మార్పుపై అనుమానాలు: ఎలాంటి వివాదాలు లేని వ్యవసాయ శాఖ పరిధిలోని 507, 548 సర్వే నెంబర్లలోని 170 ఎకరాల భూమిలో శంకుస్థాపన చేయకుండా కొత్తగా 167/1 సర్వే నెంబర్‌లో 179 ఎకరాలు కేటాయించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎవరికి ధారాదత్తం చేయడానికి ఈ మార్పు చేశారని సూటిగా ప్రశ్నించారు. రైతులకు ఎక్సల్ పట్టా ఉన్నా డబ్బులు ఇవ్వకుండా భూమి తీసుకోవడం తప్పని విమర్శించారు. భూమి లెక్కల్లో గందరగోళం: 167/1 సర్వే నెంబర్‌లో మొత్తం 239 ఎకరాలు ఉందని, అందులో ఆంజనేయ స్వామి గుడికి 4 ఎకరాలు, సబ్ రిజిస్టర్ కార్యాలయం, ప్రభుత్వ ఆఫీసుల కోసం కొంత భూమి తీసేశారని తెలిపారు. మిగిలిన 179 ఎకరాల్లోనే ఇప్పుడు కొత్తగా ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నామని చెప్పారు. అందులో 3 గుట్టలు ఉన్నాయని, వాటిని క్లీన్ చేయడానికి కనీసం 5 సంవత్సరాలు పడుతుందని వాస్తవాలు బయటపెట్టారు. BRS డిమాండ్: ముందు రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించి, వారి సమ్మతి తీసుకున్న తర్వాతనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాలను సహించేది లేదని, రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# నిమ్స్ లో మరో అరుదైన శస్త్రచికిత్స

**- కంటి గవ్వ మార్గం ద్వారా మెదడు కణితిని తొలగించిన న్యూరోసర్జరీ వైద్యులు**





పంజాగుట్ట, జూన్ 06 సామాజిక తెలంగాణ.
నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) న్యూరోసర్జరీ విభాగం వైద్యులు అత్యాధునిక ఎండోస్కోపిక్ ట్రాన్స్‌ఆర్బిటల్ అప్రోచ్ (ETOA) పద్ధతిలో మెదడు కణితిని విజయవంతంగా తొలగించి వైద్య రంగంలో మరో ఘనత సాధించారు. కంటి గవ్వ (ఐ సాకెట్) సహజ మార్గాన్ని ఉపయోగించి ఎటువంటి పెద్ద గాయం లేకుండా కణితిని తొలగించడం ఈ శస్త్రచికిత్స ప్రత్యేకత. మెదక్ జిల్లా చిన్నశంకరపేట మండలం మధుర్ గ్రామానికి చెందిన మంగలి లత (50) అనే మహిళ తీవ్రమైన తలనొప్పితో నిమ్స్‌ను సంప్రదించగా, పరీక్షల్లో కంటి వెనుక భాగంలోని పుర్రె అడుగు ప్రాంతంలో మెదడు కణితి ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా ఇటువంటి కణితులను తొలగించేందుకు తల ఎముకను తెరిచే క్రానియోటమీ శస్త్రచికిత్స అవసరమవుతుంది. అయితే రోగికి తక్కువ గాయంతో, వేగవంతమైన కోలిక కోసం నిమ్స్ వైద్యులు ఎండోస్కోపిక్ ట్రాన్స్‌ఆర్బిటల్ అప్రోచ్‌ను ఎంచుకున్నారు. ఈ శస్త్రచికిత్సలో కనుబొమ్మ సహజ మడత వద్ద చిన్న కోత చేసి, హై–డెఫినిషన్ ఎండోస్కోప్ సహాయంతో కణితిని చేరుకొని తొలగించారు. శస్త్రచికిత్సలో అత్యాధునిక 3డి న్యూరోనావిగేషన్ వ్యవస్థ మరియు CUSA (కావిట్రాన్ అల్ట్రాసోనిక్ సర్జికల్ ఆస్పిరేటర్) సాంకేతికతలను వినియోగించి మిల్లీమీటర్ స్థాయి ఖచ్చితత్వంతో కణితిని పూర్తిగా తొలగించారు. ఈ పద్ధతి ద్వారా పెద్ద ఎత్తున తల ఎముక తెరవాల్సిన అవసరం ఉండదు. బయటకు కనిపించే మచ్చలు ఉండవు. మెదడు కణజాలానికి తక్కువ నష్టం కలుగుతుంది. రక్తస్రావం, ఇన్ఫెక్షన్ ప్రమాదం తగ్గడంతో పాటు రోగి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది. నిమ్స్ డైరెక్టర్ ప్రో.నగరి బీరప్ప గారు మాట్లాడుతూ శస్త్రచికిత్స అనంతరం నిర్వహించిన పరీక్షల్లో కణితి పూర్తిగా తొలగించబడినట్లు నిర్ధారణ అయింది. రోగి ఎటువంటి న్యూరోలాజికల్ సమస్యలు లేకుండా కోలుకొని స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ అయ్యారు అని తెలిపారు. ఈ శస్త్రచికిత్సను తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్యశ్రీ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) పథకాల కింద పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇదే చికిత్సకు సుమారు రూ.10 నుండి రూ.15 లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా న్యూరోసర్జరీ విభాగ అదనపు ప్రొఫెసర్ డా. యర్రగుంట తిరుమల్ మాట్లాడుతూ, “ఎండోస్కోపిక్ ట్రాన్స్‌ఆర్బిటల్ అప్రోచ్ మెదడు కణితుల చికిత్సలో విప్లవాత్మక మార్పు. కంటి గవ్వ సహజ మార్గాన్ని ఉపయోగించడం వల్ల పెద్ద గాయాలు లేకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో రోగులకు మరింత సురక్షితమైన చికిత్స అందిస్తున్నాం” అని తెలిపారు. ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసిన న్యూరోసర్జరీ బృందం హెచ్.ఓ.డి డా.వై.వంశీకృష్ణ, డా. యర్రగుంట తిరుమల్, డా. రామ్‌నాథ్ రెడ్డి, డా. మురళీకృష్ణ, డా. ఉమా మహేశ్వర్ మరియు అనస్థీషియా బృందం డా. శ్రీలత, డా. స్వప్నలత ను డైరెక్టర్ గారు అభినందించారు. అలాగే ఈ శస్త్రచికిత్స పూర్తి ఉచితంగా నిర్వహించడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీరప్ప గారు ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలోని ప్రముఖ న్యూరోసర్జరీ కేంద్రాలలో ఒకటైన నిమ్స్‌లో ప్రతి సంవత్సరం 3,500కు పైగా మెదడు, వెన్నెముక శస్త్రచికిత్సలు నిర్వహించ బడుతున్నాయి. ఈ అరుదైన శస్త్రచికిత్స విజయవంతం కావడం ద్వారా నిమ్స్ అత్యాధునిక న్యూరోసర్జరీ సేవలందిస్తున్న అగ్రగామి ప్రభుత్వ వైద్య సంస్థగా మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది .

## ఘనంగా కాంగ్రెస్ నాయకుడు చిలువేరు శంకర్ జన్మదిన వేడుకలు సర్పంచ్ ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు



మునుగోడు, జూన్ 6 సామాజిక తెలంగాణ.
సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు శంకర్ జన్మదిన వేడుకలు మండలంలో అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మరియు ఇతర ముఖ్య నాయకులు చిలువేరు శంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అభివృద్ధిలో ఆయన అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, చిలువేరు శంకర్ అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు అందజేశారు .

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com